


జేసీ ధనుంజయ్ బదిలీ

నరసరావుపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా జాయింట్ కలెక్టర్ గనోర్ సూరజ్‌ధనుంజయ్ బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చేసింది. 2018 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ధనుంజయ్‌ను ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రటరీగా నియమించింది. 2024 జూలై 20న ఆయన ఇక్కడ జేసీగా బాధ్యతలు స్వీకరించారు. 15 నెలలకుపైగా ఆయన సమర్థవంతంగా విధులు నిర్వహించారు. జిల్లాకు జేసీగా ఇంకా ఎవర్నీ నియమించలేదు.


సూరజ్ ధనుంజయ్

బర్లీ బకాయిలు రూ.38 కోట్లు

- నగదు కోసం రైతుల ఎదురుచూపులు
- కొనుగోళ్లు నిలుపుదల చేసిన మార్క్‌ఫెడ్
- నాలుగు నెలలుగా పలువురు రైతులు నిరీక్షణ
- మొంథా నష్టం.. అదనపు కొనుగోళ్లపై రాని స్పష్టత


కలెక్టర్ వినోద్‌కుమార్‌కు తమ గోడు వెళ్లబోసుకుంటున్న బర్లీ రైతులు (పాత చిత్రం)

ఆందోళనలో ఉన్న బర్లీ పొగాకు రైతులను గట్టెక్కించేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేసింది. నిధులకు ఇబ్బంది లేకుండా రూ.250 కోట్లు కూడా కేటాయించింది. ఆత్మహత్యలే శరణ్యమనే భావనలో ఉన్న బర్లీ సాగుదారులు ప్రభుత్వ చర్యలపై ఆనందం వ్యక్తం చేశారు. అయితే నాలుగు నెలలు అవుతున్నా పలువురు రైతుల ఖాతాల్లో బర్లీ నగదు జమ కాలేదు. మార్క్‌ఫెడ్ కొనుగోళ్లను కూడా నిలిపేసింది. అయినా ఇంకా బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాతో పాటు ప్రకాశం జిల్లాకు సంబంధించి ఇంకా రూ.38 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని సమాచారం. కొనుగోళ్లు ప్రారంభంలో పొగాకును మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో విక్రయించినా తమకు ఇంకా నగదు జమ కాలేదని కొందరు రైతులు వాపోతున్నారు. కాగా ప్రభుత్వం రైతుల నుంచి పూర్తిగా బర్లీ పొగాకు నిల్వలను కొనుగోలు చేస్తామని ప్రకటించింది. కానీ పలువురు రైతుల వద్ద ఇంకా పొగాకు నిల్వలు ఉన్నా కొనుగోళ్లను మార్క్‌ఫెడ్ నిలిపేసింది. ఈ పరిస్థితుల్లో కొనుగోళ్లను కొనసాగించాలని ఒకవైపు రైతులు అభ్యర్థిస్తుండగా ప్రభుత్వం ఎటూ తేల్చలేదు. పైగా ఇటీవల వర్షాలతో బర్లీ రైతులు నష్టపోగా పరిహారంపై స్పష్టత లేకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు.

(చిలకలూరిపేట, ఆంధ్రజ్యోతి)

మూడు వారాల క్రితం బర్లీ పొగాకు కొనుగోళ్లను మార్క్‌ఫెడ్ నిలుపుదల చేసింది. అయితే బకాయిల జమ విషయం, రైతుల వద్ద ఇంకా నిల్వ ఉన్న పొగాకు విషయంపై అటు ప్రభుత్వం, ఇటు మార్క్‌ఫెడ్ ఎటూ తేల్చడంలేదు. కొనుగోళ్ల ప్రారంభం నుంచి కూడా పలువురు రైతులకు నగదు జమ కాలేదని సమాచారం. మొత్తంగా చూస్తే బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో రూ.38 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. కాగా ఇందులో ఒక్క బాపట్ల జిల్లాకు సంబంధించే రూ.30 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి. అయితే రూ.100 కోట్ల వరకు రైతుల (మిగతా 6వ పేజీలో)

తాజాగా కలెక్టర్ దృష్టికి...

బర్లీ పొగాకు కొనుగోళ్లకు సంబంధించి డబ్బులు ఇంకా తమ ఖాతాల్లో జమ అవలేదని పర్చూరు పర్యటనలో భాగంగా పలువురు బాపట్ల కలెక్టర్ వినోద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. తుఫాన్ తమను మరింతగా కుంగదీసిందని బర్లీకి జరిగిన నష్టంపై కూడా పరిహారం అందించాలని రైతులు కలెక్టర్‌ను అభ్యర్థించారు. పంట నష్టం జాబితాలో బర్లీకి చోటు కల్పించడానికి కొన్ని సాంకేతిక పరమైన చిక్కులు అవరోధంగా ఉన్నాయని, బకాయిల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా న్యాయం జరిగేలా చూస్తానని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు.

క్రమబద్ధీకరణ.. కాసులు

- మున్సిపాలిటీలకు రూ.15.65 కోట్లు జమ
- బీఆర్‌ఎస్, ఎల్‌ఆర్‌ఎస్ బకాయిలు విడుదల

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

అక్రమ నిర్మాణాలు.. లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి గతంలో జరిమానాల రూపంలో వసూలు చేసిన నగదును ఎట్టకేలకు ప్రభుత్వం మున్సిపల్ ఖాతాలకు జమ చేసింది. జిల్లాలోని మున్సిపల్ ఖాతాలకు రూ.15.65 కోట్లు జమయ్యాయి. ఆయా పురపాలక సంఘాల్లో నిధులు ప్రగతి పనులు చేపట్టేందుకు దోహదపడనున్నాయి. ఈ ఏడాది ఎల్‌ఆర్ ఎస్‌కు సంబంధించిన నిధులు విడుదల కావాల్సి ఉంది. కాగా మున్సిపాల్టీల పరిధిలో ప్లాన్లు అతిక్రమించి నిర్మించిన కట్టడాలకు గతంలో బీపీ ఎస్ కింద జరిమానాలు వసూలు చేశారు. అదేవిధంగా అనధికారిక లే అవుట్ల క్రమబద్ధీకరణ ఫీజులు పెద్దఎత్తున వసూలయ్యాయి. ఈ నిధులు ఏళ్ల తరబడి ప్రభుత్వం వద్దే ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్, ఎల్‌ఆర్‌ఎస్ బకాయిలు విడుదల కోసం మున్సిపల్ పరిపాలనశాఖ ఉన్నతాధికారులపై ఎమ్మెల్యేలు ఒత్తిడి తీసుకొచ్చారు. దీంతో నరసరావు పేట మున్సిపాల్టీకి రూ.2.65 కోట్లు విడుదలచేశారు. అలాగే చిలకలూ రిపేట మునిసిపాల్టీకి రూ.4 కోట్లు, మాచర్ల, పిడుగురాళ్ల, వినుకొండ మున్సిపాల్టీలకు రూ.3 కోట్లు చొప్పున రూ.9 కోట్లు విడుదలయ్యాయి. ఈ నిధులతో ఆయా మున్సిపాల్టీల్లో సిమెంట్ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలు జరగనున్నాయి.


నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం


గృహ ప్రవేశం చేయిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

నెరవేరుతోన్న సొంతింటి కల

పేదల గృహ ప్రవేశాల్లో ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక సొంతింటి కల నెరవేర్చే దిశగా అడుగులు పడుతున్నాయని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. పిడుగురాళ్ల రజకకాలనీలో ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద సంకుల నాగమణి నిర్మించిన గృహప్రవేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 453 మందికి గృహనిర్మాణ మంజూరు పత్రాలను అందజేశారు. ప్రధానమంత్రి అవాస్ యోజన (పీఎంఏవై) పథకం కింద పిడుగురాళ్లలో 260, దాచేపల్లిలో 104, గురజాలలో 89 మందికి గృహనిర్మాణాలు మంజూరయ్యాయి. సొంత ఇల్లులేని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రతీ మండలంలో 150కి పైగా దరఖాస్తులు చేసుకోగా వారందరికీ డిసెంబరు తర్వాత మంజూరు పత్రాలను అందజేస్తామన్నారు.

పేటసన్నిగండ్లలో కార్డెన్‌సెర్చ్

- బైకులు, మారణాయుధాలు స్వాధీనం

కారంపూడి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించేందుకు కార్డెన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు గురజాల డీఎస్పీ జగదీష్ తెలిపారు. గురువారం మండలంలోని పేటసన్నిగండ్ల గ్రామంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 33 బైకులతోపాటు గొడ్డళ్లు, కొడవళ్లు, కత్తులు వంటి మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రానున్న ఎంపీటీసీ ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామాల్లో కార్డెన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.


మాట్లాడుతున్న డీఎస్పీ జగదీష్

షాక్ నుంచి ఊరట



- యూనిట్‌కు 13 పైసలు తగ్గింపు
- ఈ నెల నుంచే అమల్లోకి ట్రూడౌన్
- విద్యుత్ వినియోగదారులకు రూ.32 కోట్లు లబ్ధి

గుంటూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గతంలో ట్రూ అప్ చార్జీలతో కరెంటు బిల్లులు షాక్ కొట్టాయి. వినియోగించిన విద్యుత్‌కు వచ్చే బిల్లుకు పొంతన లేక వినియోగదారులు అల్లాడిపోయారు. ఎప్పుడో.. ఎవరో వినియోగించిన విద్యుత్‌కు తమపై ఈ భారం ఏమిటంటూ అద్దె ఇళ్లలోని వారు ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. అయితే ఇలాంటి వారికి కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. గత ఎన్నికల ప్రచారంలో విద్యుత్ బిల్లుల భారం నుంచి ఉపశమనం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లుగా కొంత ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెల లోనే ట్రూ డౌన్ చేస్తూ బిల్లుల్లో ఆ మేరకు నగదు మినహాయించారు. గతంలో షాక్ కొట్టేలా ఉన్న కరెంటు బిల్లులకు ఇప్పుడు కొంత మేరు ఉపశమనం కల్పిస్తూ ఉన్న బిల్లులను చూసి వినియోగదారులు కొంత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎఫ్‌పీపీసీఏ చార్జీలలో ట్రూ డౌన్ పేరుతో యూనిట్‌కు 13 పైసలు తగ్గింపు ప్రక్రియ ఈ నెల నుంచే అమల్లోకి వచ్చింది. ఇంధన, విద్యుత్ కొనుగోలు ఖర్చు సర్దుబాటు (ఎఫ్‌పీపీసీఏ) ట్రూ డౌన్ రీఫండ్ అమలు కోసం 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వినియోగించిన యూనిట్లకు 13 పైసలను తిరిగి బిల్లుల్లో జమ చేయనున్నారు. వచ్చే ఏడాది అక్టోబరు వరకు ఈ ప్రక్రియ జరగనున్నట్లు ఇంధన సంస్థలు ప్రకటించాయి. గత ఏడాది ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వినియోగించిన యూనిట్లకు 13 పైసలు తగ్గించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సీఆర్‌డిఏ, గుంటూరు, పల్నాడు, బాపట్ల సర్కిల్స్ పరిధిలోని డివిజన్‌లలో గణాంకాలు లెక్కించగా రూ.32 కోట్లు వరకు వినియోగదారులకు లబ్ధి జరగనున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి నెలనెలా వినియోగించిన యూనిట్లను లెక్కించనున్నారు. 2024 ఏప్రిల్ నుంచి నెల నెలా లెక్కించి ప్రస్తుత బిల్లుల్లో జమ చేస్తారు. అయితే ఏప్రిల్ 2024 బిల్లులో వినియోగించిన యూనిట్లకు 13 పైసలు చొప్పున కలిపి నవంబరు బిల్లులో జమ చేసి బిల్లులో మైనస్ చేసి బిల్లులు అందజేస్తున్నారు.


ట్రూ డౌన్ పేరుతో బిల్లుల్లో జమ చేసిన మొత్తం

అద్దెకు ఉండే వారికి మరింత మేలు..

ఎఫ్‌పీపీసీఏ చార్జీల బాదుడుతో అద్దెలకు ఉండే వారు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చేది. అయితే ఇది గతంలో పరిస్థితి. ప్రస్తుత ట్రూ డౌన్ ఛార్జీతో ఇప్పుడు అద్దెలకు ఉండే వారికి మేలు జరగనున్నది. గతంలో అద్దెకు ఉన్న వారు విద్యుత్ వినియోగం అత్యధికంగా చేసి ఉంటే అదే ఇంట్లో ప్రస్తుతం అద్దెకు ఉండే వారికి బిల్లులో ఊరట కలగనున్నది.

డేటాబేస్‌లో అప్‌లోడ్ చేయాలి

సహకారశాఖ సమీక్షలో కలెక్టర్ కృతికాశుక్లా

నరసరావుపేట టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జాతీయ సహకార డేటాబేస్‌లో జిల్లా సహకార డేటాను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సహకార శాఖ కార్యకలాపాలపై గురువారం కలెక్టరేట్‌లో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ సహకారశాఖాధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. బహుళార్థ సాధక సౌకర్యాల సేవా కేంద్రాల గోడౌన్లను, వ్యవసాయ, వ్యవసా యేతర రుణాలపై చర్చించారు. పీఏసీఎస్‌ల్లో కంప్యూటరీకరణకు ఆదే శాలు జారీ చేశారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్లు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. ప్రతీ సంఘం ఆధ్వర్యంలో సాయిల్ టెస్టింగ్ సెంటర్లు, జన ఔషధి కేంద్రాలు, సాధారణ సేవా కేంద్రాల ఏర్పాటు గురించి ఆలోచించాలన్నారు. గ్యాస్ ఏజెన్సీలకు ఆసక్తి చూపే సంఘాల వివరాలు సేకరించాలన్నారు. సమా వేశంలో జిల్లా సహకార అధికారి ఎం నాగరాజు, డివిజనల్ కో ఆపరే టివ్ ఆఫీసర్ తిరుపతయ్య, డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి, పంచాయతీ అధికారి నాగేశ్వర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.


సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

యాజమాన్య పద్ధతులతో దిగుబడులు

యడ్లపాడు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మేలైన యాజమాన్య పద్ధతులతో శనగ పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం నగేష్ తెలిపారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, బాపట్ల వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో శనగసాగుపై రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం యడ్లపాడులో గురువారం జరిగింది. ఈ సందర్భంగా రబీలో శనగ సాగు చేసే రైతులకు ఆయన పలు సూచనలు చేశారు. శనగ విత్తే ముందు కిలో విత్తనానికి కార్బండిజమ్ 2.5 గ్రాములతో, ట్రైకోడెర్మా పొడి 10 గ్రాములతో వేర్వేరుగా శుద్ధి చేయాలన్నారు. విత్తనశుద్ధి అనంతరం విత్తితే తెగుళ్ల నుంచి పంటను రక్షించుకోవచ్చన్నారు. ఎకరాకు 30 నుంచి 35 కిలోల విత్తనం వేసుకోవాలని, వరసల మధ్య 12 అంగుళాలు, మొక్కకు మొక్కకు మధ్య 4 అంగుళాల దూరం ఉండేలా విత్తుకోవాలన్నారు. ఎకరాకు 18 కిలోల యూరియా, 50 కిలోల డీఏపీ లేదా 125 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్‌ను వేసుకోవాలన్నారు. విత్తనం వేసిన 24 గంటల వ్యవధిలో పెండిమిథాలిన్ కలుపు మందును ఎకరానికి 1 నుంచి 1.2 లీటర్ల చొప్పున నీటిలో కలిపి పిచికారీ చేసుకుంటే కలుపును సులభంగా నిర్మూలించుకోవచ్చన్నారు. శనగలో వచ్చే తెగుళ్లు, నివారణ చర్యలు గురించి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సత్యగాపోల్ వివరించారు. అనంతరం వ్యవసాయ కళాశాల విద్యార్థుల గురించి ప్రదర్శన రూపంలో వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థినులు హమీద, జ్యోత్స్న, హర్షిత, భాగ్యశ్రీ, భువనేశ్వరి, రైతులు పాల్గొన్నారు.


కార్యక్రమానికి హాజరైన రైతులు, శాస్త్రవేత్తలు

వినుకొండలో అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు

- ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో రేపు ప్రారంభం

వినుకొండటౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వినుకొండలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో 69వ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు జరుగుతాయని జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరి ఎన్ సురేష్ కుమార్, త్రిపురాపురం మేజర్ డీసీ గంగినేని రాఘవ తెలిపారు. స్థానిక జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన పోటీల వివరాలు ప్రకటించారు. శనివారం ప్రారంభమయ్యే పోటీలు 17వ తేదీ వరకు జరుగుతాయన్నారు. 13 జిల్లాల నుంచి అండర్-19 విభాగానికి చెందిన పురుషులు, మహిళలకు చెందిన 26 జట్లు పోటీల్లో పాల్గొంటాయన్నారు. సుమారు 500 మంది విద్యార్థులతో మూడురోజుల పాటు ఈ పోటీలు అంగరంగవైభవంగా నిర్వహిచడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి హర్యానాలో జరిగే జాతీయ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. నరసరావుపేట డివిజనల్ ఎస్‌జీఎఫ్ కోఆర్డినేటర్ వైవీ చిరంజీవిరావు, వినుకొండ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు అంగటి బాజు, గణప వీరాంజనేయులు, రాగుల రాధాకృష్ణమూర్తి, పాపచాని చిన్నరామయ్య, కాకు మాని రాజేష్, మద్దం వెంకటేశ్వర్లు, ఎన్ వెంకటరత్నం, చిన్న అంకారావు, మహేష్, వినుకొండ జోన్ వ్యాయామ ఉపాధ్యాయులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సెక్రటరి సురేష్‌కుమార్, డీసీ గంగినేని రాఘవ

పీ-4పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి


అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ ప్రధాన ఆశయమైన పీ-4 అమలుపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పీ-4 అమలు, ప్రజలు అందించే అర్జీల పరిష్కారంపై గురువారం చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ-4 అమలులో అధికారు లు నిర్లక్ష్యాన్ని వీడాలన్నారు. గ్రామ, మండల, పట్టణ స్థాయి నాయకులతో సమన్వయం చేసుకుంటూ బంగారు కుటుంబాల కలలు, ఆశయాలను నిజం చేయాలన్నారు. పేదరిక నిర్మూలనకు దోహదపడే పీ-4లో భాగంగా సచివాలయ సిబ్బంది గుర్తించిన బంగారు కుటుంబాల బాధ్యతలను మార్గదర్శులకు అప్పగిం చడంతో పాటు, మార్గదర్శుల ఎంపికలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలన్నారు. పేదలకు అండగా నిలవాలనే ఆలోచన ఉన్న ప్రతిఒక్కరినీ మార్గదర్శుల జాబితాలో చేర్చాలన్నారు. ఆదాయం తక్కువ ఉన్నా పేదలకు సేవచేయాలని అనుకుంటారని, అలాంటి వారిని ఒకచోటికి చేర్చి, వారిద్వారా బంగారు కుటుంబాలకు ఏవిధంగా న్యాయం చేయగలమనే దానిపై ఆలోచన చేయాలన్నారు. పేదరిక నిర్మూలనలో భాగస్వాములయ్యే మార్గదర్శులకు ప్రభుత్వం ఏవిధంగా అండగా ఉంటుందో, ఎలాంటి రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తుందో స్పష్టంగా తెలియచేయాలన్నారు. ప్రజల నుంచి స్వీకరిస్తున్న అర్జీల పరి ష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కమిషనర్ శ్రీహరిబాబు, మహమ్మద్ అలీ, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సాగుకు వేళాయె.. రాయితీ విత్తనం లేదాయె


నరసరావుపేట : జొన్నలగడ్డ ప్రాంతంలో సాగుకు సిద్ధం చేసిన పొలం

- శనగ విత్తనాల కోసం రైతుల ఎదురుచూపులు
- 50 శాతం రాయితీ కోరుతున్న అన్నదాతలు
- సాగు లక్ష్యం 63,750 ఎకరాలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

శనగ సాగుకు అనుకూల వాతావరణం నెలకొంది. విత్తుకు పొలాలను రైతులు సిద్ధం చేశారు. ఎరువులు కూడా ఎద పెడుతున్నారు. జిల్లాలో 63,750 ఎకరాల్లో శనగ సాగు లక్ష్యం పెట్టుకున్నారు. పొగాకు సాగును నిషేధించి ప్రత్యామ్నాయంగా శనగ, మొక్కజొన్న సాగు చేసుకోవాలని సూచించిన వ్యవసాయ శాఖ రాయితీపై విత్తనాల పంపిణీని విస్మరించింది. విత్తనాలు అందజేయడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతుండటం అన్నదాలను ఆందోళనకు గురిచేస్తోంది. రాయితీ శనగ విత్తనం ప్రభుత్వం అందిస్తుందా.. లేదా అన్న సందేహాలు వారిలో నెలకొన్నాయి.

50 శాతానికి రైతుల విజ్ఞప్తి

గతేడాది జిల్లాలో 15,840 ఎకరాల్లో పొగాకు సాగ చేశారు. పొగాకు సాగు నిషేధంతో ప్రత్యామ్నాయంగా శనగ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతుందని.. వ్యవసాయ శాఖ అంచనా వేసింది. గతేడాది 28,630 ఎకరాల్లో శనగ సాగు కాగా.. ప్రభుత్వం 25 శాతం రాయితీపై విత్తనం పంపిణీ చేసింది. ఈసారి శనగ సాగు విస్తీర్ణం 63,750 ఎకరాలకు పెరుగుతుందని భావించింది. ప్రభుత్వం గత రాయితీపైనే విత్తనం అందిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటిస్తుండటంతో అన్నదాతలు పెదవి విరుస్తున్నారు. 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరుతున్నారు.

వెంటనే పంపిణీకి చర్యలు

రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ చేసేందుకు వెనువెంటనే చర్యలు చేపడు తున్నామని వ్యవసాయ శాఖ జేడీ జగ్గారావు తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా కిలోకు 25 శాతం సబ్సిడిపై పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆరు వేల క్వింటాళ్ల శనగ విత్తన నిల్వలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.

రాయితీ తగ్గించిన వైసీపీ ప్రభుత్వం..

గత వైసీపీ ప్రభుత్వం శనగ విత్తనం రాయితీని 50 నుంచి 25 శాతానికి తగ్గించింది. పంట మార్పిడి చేసే నేపథ్యంలో విత్తన రాయితీని పెంచాల్సి బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 50 శాతం రాయితీపై ఎకరాకు 40 కేజీల చొప్పున శనగ విత్తన సరఫరాను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం గతేడాది కేజీకి రూ.23.50 రాయితీ కల్పించింది. 50 శాతం రాయితీ పెంచితే రూ.47ల సబ్సిడీ రైతులకు అందే అవకాశం ఉంటుంది. అంటే ఎకరాకు రూ.1,880 రాయితీ రైతులకు లభించే అవకాశం ఉంటుంది. వ్యవసాయ శాఖకు జిల్లాల వారీగా శనగ విత్తన సరఫరాకు ఇండెంట్‌లు ఇచ్చారు. దీనిపై ఏపీ సీడ్స్ నుంచి ఉలుకు పలుకు లేదు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు..యువకుడి మృతి


విజయ్‌కుమార్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

దాచేపల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అదుపుతప్పి అతివేగంగా ప్రయాణిస్తున్న కారు.. ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందగా.. వెనుక కూర్చున్న మరో యువకుడికి కాలు విరిగిన ఘటన బుధ వారం రాత్రి నడికుడి మలుపు వద్ద జరిగింది. పోలీసులు, బంధువుల వివరాల మేరకు.. గుంటూరు నుంచి సిద్ధిపేట కు మితిమీరిన వేగంతో వస్తున్న కారు ద్విచక్ర వాహనం పై వెళ్తున్న తాడిపర్తి విజయ్‌కుమార్‌రెడ్డి (28)ని వేగంగా ఢీకొట్టింది. దీంతో విజయ్‌కుమార్‌రెడ్డి తలకు తీవ్ర గాయ మై అక్కడికక్కడే మృతిచెందాడు. బండిపై ఉన్న మరో యువకుడు కుడి కాలు విరిగి తీవ్ర రక్తస్రావమైంది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. క్షతగాత్రుడిని ఆసుప త్రికి తరలించారు. విజయ్‌కుమార్‌రెడ్డి మృతదేహాన్ని గురజాల ప్రభుత్వ వైద్యశాల కు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడి తండ్రి శ్రీనివాసరెడ్డి దాచేపల్లి లో ఎరువుల కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కుమారుడికి వివాహ ప్రయ త్నాలు చేస్తుండగా.. ఈలోగా ఈ ఘటన జరగడంతో కుటుంబం తల్లడిల్లిపోతోంది. సీఐ భాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

దుగ్గిరాల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. చింతలపూడి వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు గాయపడి ఆసుపత్రి పాలైన విషయం విధితమే. గాయపడిన వారిలో అంగలకుదురుకు చెందిన దుడ్డి ప్రశాంత్(31)ని 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. అనంతరం ప్రశాంత్‌ను గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. చికిత్సపొందుతూ మృతిచెందినట్లు ఎస్సై ఎస్. వెంకటరవి తెలిపారు.

ఏఎన్‌యూ దూరవిద్య

పీజీ పరీక్ష ఫలితాలు విడుదల


పరీక్ష ఫలితాలు విడుదల చేస్తున్న సీడీఈ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు

ఏఎన్‌యూ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం దూరవిద్య కేంద్రం పరిధిలో జూలై, ఆగస్టులో జరిగిన పలు పీజీ కోర్సుల పరీక్ష ఫలితాలను దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయల పాటి వెంకటేశ్వర్లు, పరీక్షల విభాగ కోఆర్డినేటర్ ఆచార్య డి. రామచంద్రన్ గురువారం విడుదల చేశారు. ఎంఏ సంస్కృతం, పొలిటికల్ సైన్స్ మొదటి, ద్వితీయ, తృతీయ, నాల్గవ సెమిస్టర్, ఎమ్మెస్సీ జువాలజీ, బోటనీ, మైక్రో బయాలజీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు ఈ నెల 29 తేదీలోగా అందజేయాలని సూచించారు. పరీక్షల విభాగ డిప్యూటీ రిజిస్ట్రార్ జైనలుద్దీన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు కృష్ణవేణి, కోదండపాణి, టంకశాల వెంకటేశ్వర్లు, ఉద్యోగి వలి పాల్గొన్నారు.

WANTED
International DELHI PUBLIC SCHOOL(IDPS), VINUKONDA
DAY & RESIDENTAIL
❖ RECEPTION, FRONT OFFICE INCHARGE, TELE CALLERS
❖ A.O'S, PRO'S AND BUSINESS MANAGERS
❖ P.E.T'S (ALL GAMES), ACTIVITY TEACHERS
❖ EX ARMY, NAVY, AIR FORCE STAFF
INTERVIEW DATE : 16-11-2025 (9 A.M TO 5 P.M)
VENUE: ADMINISTRATIVE OFFICE
International DELHI PUBLIC SCHOOL(IDPS),
Markapur Road, Near Chandamama Cafe, Dollars City, Vinukonda, Palnadu (Dist)
Contact:7095566881,7095566882
idpsvnkjobs@gmail.com

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➡ TATA కంపెనీ లో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్ లీడర్స్ కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. సంప్ర॥ 94908 66938. AJG-239731

➡ విశ్రాంత ఉద్యోగులకు, గృహిణులకు శుభవార్త. గుంటూరు నగరంలోని కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు 10th Pass 30 సం॥పై వయస్సు వారు కావలెను. ఫోన్ : 9490127118 AJG-267453

➡ కృష్ణ సాయి క్లాత్ షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ మెన్స్ & హెల్పర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ నాయర్ హోటల్ సెంటర్, లక్ష్మీపురం, గుంటూరు. ఇంట్రెస్ట్ ఉన్న వారు మాత్రమే కాల్ చేయండి. 9885513844. AJG-267456

PLOT FOR SALE

➡ నిడుముక్కల గ్రామం, వైష్ణవి వెంచర్‌లో CRDA అప్రూవల్‌తో 259 చదరపు గజాల ప్లాట్, తూర్పు ఫేసింగ్‌తో అమ్మకానికి కలదు. గజం 16,0000 మాత్రమే సంప్రదించండి సెల్ నెంబర్ : 94935 18959, 9666613387. AJG-267408

FLAT FOR SALE

➡ గుంటూరు, గుజ్జనగుండ్ల పెద్ద పలకలూరు రోడ్డు కరెంటు ఆఫీసు, Opp. రోడ్డులో సాయి కృష్ణనగర్, 3వలైన్‌లో శ్రీ సాయి కృష్ణ అపార్ట్‌లో 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్స్ మొత్తం 5.2313Sft తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 9849470552. RK-629

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➡ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999 AJB-259768

పోయినవి

➡ పొన్నెకంటి కోటేశ్వరరావు S/o. మోహనరావు, D.No. 11-4-60/1, డొంక రోడ్డు, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా. AP. నాకు చెందిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెంబర్ 6515/2010 (S.R.O. తెనాలి). తెనాలి చెంచుపేటలోని జిరాక్స్ తీసుకొని వెళుతుండగా దారిలో ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ 18-08-2025న పోయినది. కావున ఎవరికైనా దొరికినచో 8121313988కు తెలుపగలరు. AJG-249456

10th క్లాస్ సర్టిఫికెట్ పోయినది

➡ మదతల శివచరణ్ S/o. మదతల శంకర్‌రెడ్డి, వయస్సు : 18 సంవత్సరాలు, డోర్ నెంబర్ : 25-16-298, ఆదర్శనగర్ 4వ లైన్, గుంటూరుకు చెందిన నేను గుంటూరు AT. అగ్రహారంలోని సెంట్రల్ స్కూల్లో చదివిన ఒరిజినల్ పదవ తరగతి సర్టిఫికెట్ ఏప్రిల్ 2022లో జారీ చేసిన, Roll No. 2215109175 సర్టిఫికెట్ మార్కెట్ నుండి RTC బస్టాండ్‌కి ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికినవారు దయచేసి ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు. 9347832532, 99122 82035. AJG-267457

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!



గుంటూరు 1 టౌన్ - 97036 18725
గుంటూరు 2 టౌన్ - 99854 01056
తెనాలి - 99854 11202
నరసరావుపేట - 99854 11206
బాపట్ల - 99663 35084
పిడుగురాళ్ళ - 93909 05725
మంగళగిరి - 93986 73618
అమరావతి - 95027 86195
పొన్నూరు - 97042 99094
రేపల్లె - 99854 12254
చిలకలూరిపేట - 91103 23914
వినుకొండ - 99662 50266
మాచర్ల - 88861 19952
సత్తెనపల్లి - 97048 67908
ప్రత్తిపాడు - 90003 34285
సర్క్యులేషన్ మేనేజర్: 99854 11214
ఇట్లు: బ్రాండ్ మేనేజర్

సమర్థంగా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌లు

● కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

బాపట్ల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గాల అభివృద్ధి కోసం విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌లను ఏర్పాటు చేసి సమర్థంగా పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. జిల్లాలోని 6 నియోజకవర్గాలకు సంబంధించిన విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ల సిబ్బందితో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. బాప ట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో విజన్ యాక్షన్ ప్లాన్ బాప ట్ల నియోజకవర్గ యూనిట్ ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యాల య ప్రాంగణం మొక్కలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారికి, ఎమ్మెల్యేకు ప్రత్యేక క్యాబిన్‌లు ఏర్పా టు చేశారని.. ఈ విధంగా ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయా లని సూచించారు. అద్దంకి నియోజకవర్గంలో ఎంపీడీఓ కార్యాలయం 2వ అంతస్తులో, పర్చూరు నియోజకవర్గంలో కొల్లావారిపాలెం పం చాయతీ కార్యాలయంలో, చీరాల నియోజకవర్గంలో ఎంపీడీఓ కార్యా లయం, రేపల్లె నియోజకవర్గంలో ఎన్టీఆర్ ప్రాథమిక పాఠశాల మొద టి అంతస్తులో, వేమూరు నియోజకవర్గంలో ఎంపీడీఓ కార్యాలయం నందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో యాక్ష న్‌ప్లాన్ యూనిట్ నిర్వాహణకు రూ.10లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో రూ.8 లక్షలు కార్యాలయ ఫర్నీచర్, ఉపకరణా లకు..రూ. 2లక్షలు కార్యాలయ పెయింటింగ్, మరమ్మతులకు కేటా యించినట్లు తెలిపారు. ప్రతి కార్యాలయానికి ఫర్నీచర్, ఉపకరణాలు సరఫరా చేశారన్నారు. పెయింటింగ్, మరమ్మతులు పది రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. సిబ్బంది పూర్తి బాధ్యత నియోజకవర్గ ప్రత్యేకాధికారిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. విజన్ యాక్షన్ ప్లా న్ యూనిట్‌లను తనిఖీ చేస్తామన్నారు. ఈ సమయంలో అందరు ఐడీ కార్డు ధరించి ఉండాలని, కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లోని జిల్లా స్థాయి విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఫర్నీచర్, ఉపకర ణాలను పరిశీలించి సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. ఈ కా ర్యక్రమంలో ముఖ్య ప్రణాళికాధికారి షాలెం రాజు, విద్యుత్ ఎస్ఈ ఆంజనేయులు, మున్సిపల్ డీఈ కృష్ణారెడ్డి, విద్యుత్ ఈఈలు, డీఈ లు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయండి

● అధికారులకు జడ్పీ చెర్‌పర్సన్ ఆదేశం


మాట్లాతున్న జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా

గుంటూరు సిటీ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఆదేశించారు. స్థానిక గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం 15 ఆర్థిక సంఘం, సాధారణ నిధులపై జరిగిన సమీక్ష సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఆయా నిధులు కింద చేపట్టిన పనులు ఏ దశలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని పనులు పూర్తి కాగా మరికొన్ని మధ్య దశలో ఉన్నాయని, ప్రారంభించాల్సిన పనులు కూడా మిగిలి ఉన్నాయని అధికారులు తెలిపారు. వాటి వివరాలను తనకు తెలియజేయాలని చైర్‌పర్సన్ కోరారు. 2025 -26 సంవత్సరానికి పనుల అంచనాలు తయారు చేసి, 2026- 27 బడ్జెట్ కూడా తయారు చేయాలని ఆమె అధికారులను కోరారు. అదేవిధంగా శిలాఫలకాల విషయంలో ప్రొటో కాల్‌ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ ఏఓలు, మూడు జిల్లాల పంచాయతీరాజ్ ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్సీలు, ఈఈ, డీఈలు పాల్గొన్నారు.

మహిళలు పురుషులకంటే తక్కువ కాదు

● నావికాదళ లెఫ్టినెంట్ కమాండర్ ఐశ్వర్య


వర్చువల్‌గా విద్యార్థులతో మాట్లాడుతున్న బొడ్డపాటి ఐశ్వర్య

బాపట్ల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : ఏ రంగంలోనైన మహిళలు పురుషుల కంటే తక్కువ కాదని.. లక్ష్య సాధనలో మార్గనిర్దేశం చేసే ఉన్నత వ్యక్తుల సూచనలను పరిగణంలోకి తీసుకొని అడుగు ముం దుకు వేయాలని భారత నావికదళ లెఫ్టినెంట్ కమాండర్ బొడ్డపాటి ఐశ్వర్య అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో దీక్షారంభం మూ డోవరోజు కార్యక్రమంలో జూమ్ సమావేశం ద్వారా అతిథిగా పాల్గొ న్న ఆమె నూతన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తనకు పెద్ద లు, సహచరులిచ్చిన ప్రోత్సాహంతో ఐ.ఎన్.ఎస్.వి తరణిలో ప్రపంచా న్ని చుట్టి వచ్చిన మొదటి మహిళా సిబ్బందిలో ఒకరుగా గుర్తింపు పొందానని తెలిపారు. జీవితం సవాల్‌తో నిండి ఉంటుందని.. ఈ వా స్తవాన్ని గుర్తించిన విద్యార్థులు తమకు దక్కిన సౌకర్యవంతమైన ప రిధి నుంచి బయటకొచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. బిడ్డల కల లను సాకారం చేసుకునేందుకు తల్లిదండ్రులు సంపూర్ణంగా సహక రించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనరాణి, డాక్టర్ శ్రీరేఖ, బోధన, బోధనేతర సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లపై సీఆర్డీఏ కొరడా


అమరావతి మండలంలో అనధికార లేఅవుట్‌ను చదును చేయిస్తున్న సీఆర్డీఏ అధికారులు

తుళ్లూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): అక్రమ లేఅవుట్లపై సీఆర్డీఏ కొరడా ఝులిపించింది. గత వైసీపీ ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా సీఆర్డీఏ పరిధిలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వెంచర్లను ఏర్పాటు చేశారు. అందులో ప్లాట్లు కొన్నవాళ్లు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. వారం నుంచి సీఆర్డీఏ కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఈ అక్రమ లేఅవుట్‌లను గుర్తించి ధ్వంసం చేస్తోంది. గురు వారం కృష్ణాజిల్లా నందిగామ జోన్ పరిధిలోని జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామ సర్వే నంబరు 120బై 1ఏ2(పీ)లో 5.00 ఎకరాల లేఅవుట్‌ను సీఆర్డీఏ అధికారులు పొక్లెయిన్‌తో తొలగించారు. అలాగే ఉంగుటూరు మండలంలోని సర్వే నంబరు 141(పీ)లోని 1.50 ఎకరాలు, గుంటూరు జిల్లా అమరావతి మండలంలోని డోర్ నంబరు 78బైఏ2బి, బి2సీలోని అనధికార లేఅవుట్లను ధ్వంసం చేయించారు. అనధికార లేఅవుట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని రాయ పూడి రెవెన్యూలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం గురువారం ఓ ప్రక టనలో హెచ్చరించింది.

నేడే బ్రహ్మాండమైన విడుదల



కీర్తన - గుంటూరు
హరిహర మహల్ - గుంటూరు
మైత్రి ఫోనెక్స్ మాల్ - గుంటూరు
గోరంట్ల సినిమాస్ - గుంటూరు
ఆశ - తెనాలి
సురేష్ మహల్ - చీరాల

'బర్లీ' బకాయిలు.. రూ.38 కోట్లు

(5వ పేజీ తరువాయి)

ఖాతాల్లో జమ చేశామని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో పలు గ్రామాల్లోని రైతులు మాత్రం ఇంకా తమ ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని చెప్తున్నారు. బర్లీ పొగాకు కొనుగోళ్లు ప్రారంభమైన మొదటి వారంలోనే తమ ఉత్పత్తులను అమ్ముకున్న రైతులకు సైతం ఇంకా డబ్బులు జమ కాలేదని తెలుస్తోంది. దాదాపు నాలుగు నెలలుగా బకాయిలు జమ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. బర్లీ బకాయిల డబ్బుల వ్యథ ఇలా ఉంటే మొంథా తుఫాన్ రూపంలో నిల్వ ఉంచిన బేళ్లను మరింత దెబ్బతీసింది. మొంథా మిగిల్చిన నష్టాలకు సంబంధించి అన్ని పంటల గణన జరిగినప్పటికీ సాంకేతిక అంశాలతో ఆ జాబితాలో బర్లీ పొగాకు పేరు లేదు. దీంతో సాగుదారులు నీరుగారిపోయారు. ఇదే విషయాన్ని రైతులు తాజాగా కారంచేడులో పర్యటించిన కేంద్ర బృందం దృష్టికి కూడా తీసుకెళ్లారు.

రైతుల వద్ద ఇంకా 50 వేల క్వింటాళ్లు

క్షేత్రస్థాయిలో నాలుగు జిల్లాల పరిధిలోని రైతుల వద్ద ఇంకా 50,000 క్వింటాళ్ల బర్లీ నిల్వలు ఉంటాయనేది అంచనా. కాగా మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా రైతులు కలిసి పొగాకు కొనుగోళ్లపై అభ్యర్థించారు. ఈ క్రమంలో 20,000 క్వింటాళ్ల అదనపు బర్లీ కొనుగోళ్లపై జిల్లా అధికారులు మార్క్‌ఫెడ్‌కు పంపిన ప్రతిపాదనలపై ఇప్పటికీ కదలికలేదు. రోజులు గడుస్తున్నాయే కానీ అదనపు కొనుగోళ్లపై మార్క్‌ఫెడ్ నుంచి స్పందన లేకపోవడంతో ఆశలు వదులుకోవడమే మేలనే అభిప్రాయానికి దాదాపు రైతులు వచ్చారు. ఇందులో దాదాపు 10,000 క్వింటాళ్ల వరకు మొంథా తుఫాన్ దెబ్బకి పూర్తిగా నాణ్యత దెబ్బతిని లోగ్రేడ్ రకంలో చేరిపోయింది. అటు అదనపు కొనుగోళ్లు లేక, ఇటు మొంథా నష్ట పరిహార జాబితాలో తమకు చోటు దక్కక, బకాయిలకు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి బర్లీ రైతాంగానిది.

గుంటూరు	: నాజ్‌థియేటర్	రేపల్లె	: రాజ్యలక్ష్మీ
గుంటూరు	: హరిహరమహల్	బాపట్ల	: విజయకృష్ణ
గుంటూరు	: సినీప్రైమ్	పొన్నూరు	: శ్రీలక్ష్మీ
గుంటూరు	: సినీస్కేర్	వినుకొండ	: కీర్తి
గుంటూరు	: పోనిక్స్‌మాల్ (మైత్రి)	పిడుగురాళ్ళ	: అశ్విని
గుంటూరు	: వి.ప్లాటినో	సత్తెనపల్లి	: లక్ష్మీథియేటర్
గుంటూరు	: జె.ఎల్.ఈ.సినిమాస్	అద్దంకి	: వి.ఎన్.ఎస్.థియేటర్
ఒంగోలు	: గోరంట్లసినిమాస్	టంగుటూరు	: వెంకటేశ్వర
ఒంగోలు	: రవిప్రియామాల్	చీమకుర్తి	: కె3కెసినిమాస్
తెనాలి	: సంగమేశ్వర థియేటర్		
నరసరావుపేట	: లక్ష్మీనరసింహడీలక్స్		
నరసరావుపేట	: గీతామల్టీప్లెక్స్		
చీరాల	: సురేష్‌మహల్		
మంగళగిరి	: ఊర్వశిథియేటర్		
మాచర్ల	: వెంకటేశ్వరథియేటర్		

రాణా దగ్గుపాటి, దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ నటించిన రియల్ స్టోరీ



నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	122, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

వర్కింగ్ జర్నలిస్టుల..

అక్రిడిటేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

● సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ విశ్వనాథన్

గుంటూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర, జిల్లా స్థాయిలో పనిచేస్తున్న పాత్రికేయులకు రెండేళ్ల (2026 - 2027) కాలపరిమితికి సమాచార, పౌర సంబంధాల శాఖ జారీ చేసే నూతన అక్రిడిటేషన్‌లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనల మేరకు అర్హత కలిగిన పాత్రికేయుల దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తారని తెలిపారు. గతంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 30 నాటికి ముగుస్తున్నందున నూతన అక్రిడిటేషన్స్ జారీ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. దరఖాస్తుల నమోదుకు ముందుగా మీడియా సంస్థల వివరాలు పోర్టల్‌లో పొందుపరచాల్సి ఉన్నందున సంబంధిత పత్రాలను పెన్‌డ్రైవ్‌లో పొందు పరిచి, కాపీలను గుంటూరు బ్రాడీపేటలోని డీపీఆర్వో కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. అనంతరం పాత్రికేయులు నవంబర్ 14వ తేదీ నుంచి mediarelations.ap.gov.in వెబ్‌సైట్‌లో సూచించిన విధంగా సంబంధిత పూర్తి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని డైరెక్టర్ పేర్కొన్నారు.

సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ ప్రత్యేక రైలు

గుంటూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ స్పెషల్ ట్రైన్‌ని నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 07619 సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ ప్రత్యేక రైలు ఈ నెల 16న రాత్రి 7.40కి బయలుదేరి 10.28కి నడికుడి, 10.58కి పిడుగురాళ్ల, 11.38కి సత్తెనపల్లి, అర్ధరాత్రి దాటాక 12.35కి గుంటూరు, 17వ తేదీ ఉదయం 9.30కి కాకినాడ టౌన్‌కు చేరుకొంటుందన్నారు.

రంగు మారిన పత్తిని తీసుకురావొద్దు

● మార్కెటింగ్ ఏడీ సత్యనారాయణ చౌదరి

గుంటూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గుడ్డి, కౌడి, రంగుమారిన పత్తిని జిల్లాలోని పత్తి కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకురావొద్దని వ్యవసాయ, వాణిజ్య మార్కెటింగ్ అధికారి సత్యనారాయణ చౌదరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ఏఎంసీల పరిధిలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోళ్లను ప్రారంభించామన్నారు. పత్తి రైతులందరూ తమ పేర్లను వారికి సమీపంలోని రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకొని కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ చేయించుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్ జరిగిన తేదీన పత్తిని ప్లాస్టిక్ సంచులలో కాకుండా లూజు రూపంలో ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా 12 శాతం లోపు తేమ ఉన్న పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. క్వింటాల్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.8,110 ధర నిర్ణయించిందన్నారు. రైతులు ఎవరూ మధ్యవర్తులు/దళారుల వద్దకు వెళ్లకుండా నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లులకు తీసుకొచ్చి విక్రయించి.. కనీస మద్దతు ధరని పొందాలని విజ్ఞప్తి చేశారు.

ఇసుక ట్రాక్టర్లు అడ్డగింత..వాగ్వాదం


కొల్లూరు కరకట్టపై ట్రాక్టర్లను అడ్డుకుంటున్న రెవెన్యూ, పోలీసు సిబ్బంది

కొల్లూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పెసర్లంక అరవింద వారధి నుంచి ఇసుక లోడుతో వస్తున్న 50 ట్రాక్టర్లను కొల్లూరు కరకట్ట వద్ద రెవెన్యూ, పోలీసు సిబ్బంది గురువారం అడ్డుకున్నారు. దీంతో ట్రాక్టర్ల యజమానులకు, సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇసుక తవ్వకాలకు అనుమతి లేదంటూనే.. తమను అడ్డుకుని.. రెండు ట్రాక్టర్లను ఎందుకు పంపించారని ట్రాక్టర్ల యజమా నులు నిలదీశారు. అయితే ఆ రెండు ట్రాక్టర్ల ఇసుక ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసమని.. వివరించినప్పటికి ట్రాక్టర్ల యజమానులు వినిపించుకోలేదు. దీంతో విషయాన్ని ఫోన్ ద్వారా సీఐ ఆంజనేయులకు తెలుపగా.. ఆయన ట్రాక్టర్ల ని ర్వాహకులతో మాట్లాడారు. తాను క్రైమ్ మీటింగ్‌లో ఉన్నానని.. సాయంత్రం మాట్లాడదామని అప్పటి వరకు తొందరపడొద్దంటూ సర్ది చెప్పారు. దీంతో ని ర్వాహకులు ట్రాక్టర్లతో వెనుదిరిగారు.

47,533 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 48,406 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 47,533 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 13,564 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	10000	13500
334	10000	17500	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	10000	15000	334	10500	17000
273	10500	14200	నెంబరు. 5	---	---
341	10000	17000	273	----	----
4884	----	----	341	10000	17400
సూపర్ 10	----	----	4884	11000	14500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	16000	తేజ	10000	15500
షార్క్-1	-----	----	బ్యాడిగి	10000	17500
బ్యాడిగి	10500	17000	దేవనూరు డీలక్స్	10500	16300
దేవనూరు డీలక్స్	10500	16400	తాలుకాయలు	5000	8800

శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానం, కోటప్పకొండ క్షేత్రము
నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
ఆర్.సి.నెం. ఎ1/15/2024-8, తేది : 13-11-2025
దేవదాయ ధర్మదాయ శాఖ, పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు నాలుగు నిర్మాణ పనులకు ఆన్‌లైన్ టెండర్లు పిలువబడుచున్నవి. మిగతా వివరములకు http://tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును. ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయము పనివేళలలో సంప్రదించగలరు.
కోటప్పకొండ క్షేత్రము, ది. 13-11-2025 — వ్యవస్థాపక ధర్మకర్త — సం/- సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ
ఆర్.ఓ.సి.నెం:2975/2025/ఇ1 తేది. 13.11.2025
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం48/జే.టి.ఓ/2025-26 తేది. 13.11.2025
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ- సాధారణ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.
మొత్తము పనులు - 20 అంచనా వ్యయము రూ.322.44 లక్షలు
1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేది. : ది.14-11-2025 ఉదయము గం.11.00 ని.ల నుండి
2. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేది : ది.28-11-2025 ఉదయము గం.11.00 ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరచు తేది. : ది.28-11-2025 మధ్యాహ్నము గం.02.00 ని.లకు
మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in చూడగలరు.
సం/- కమీషనర్, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి: 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

పత్తి పంటను పరిశీలించిన అధికారులు

వెల్దుర్తి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగిరెడ్డి పల్లె గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బాలాజీ గంగాధర్ గురువారం పత్తి పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి పంటలో కాయకుళ్లు తెగులు కనిపిస్తుందని, దాని నివారణకు మూడు గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మూడు లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పంట ఎర్రబారి ఉంటే మెగ్నీషియం బోరాన్‌ను పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

సాయి వృద్ధాశ్రమంలో అన్నదానం

పిడుగురాళ్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జానపాడు గ్రామానికి చెందిన కూరపాటి విజయ 10వ వర్ధంతి సందర్భంగా కుటుంబసభ్యులు గురువారం పట్టణంలోని సాయి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. కూరపాటి విజయ భర్త సాంబయ్య, కుమార్తె మువ్వా సరోజిని, లింగయ్య, వీరవెంకట సత్యనారాయణ, సాత్విక్‌లు పాల్గొని ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు.

కల్యాణ మండపం ఏర్పాటుకు సహకరించండి

పిడుగురాళ్ల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): బలిజ్య రజక సంఘం పిడుగురాళ్ల కమిటీ సభ్యులు బుధవారం రాత్రి రజక కాలనీలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును కలిశారు. కల్యాణ మండపం నిర్మాణం కొరకు సహకరించి నిధులు మంజూరు చేసేలా చూడాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యే యరప తినేనికి విన్నవించి అందించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తన వంతు నిధులు మంజూరు చేసేలా చూస్తానని చెప్పారు.

నేడు చాగల్లులో సత్యహరిశ్చంద్ర నాటకం

నకరికల్లు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఈనెల 14వ తేదీ రాత్రి చాగల్లులో సత్య హరిశ్చంద్ర నాటకాన్ని ప్రదర్శించనున్నట్లు చాగల్లు శ్రీఆంజనేయ నాటక కళాకారుల సంఘం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, భాషా సాంస్కృతిక సమితి విజయవాడ సౌజన్యంతో ఈ నాటకాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలుగు నాటక కళ పట్ల, సాహిత్యం పట్ల పౌరాణిక భాషా సాహిత్యం పట్ల ఆసక్తిగల ప్రేక్షకులు నాటకాన్ని చూడాలని ఆకాంక్షించారు.

నేటి నుంచి శ్రీప్రసన్నాంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

సత్తెనపల్లి రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని కట్టావారిపాలెంలో ఈనెల 14వ తేదీ నుంచి శ్రీప్రసన్నాంజనేయస్వామి 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని దేవస్థాన నిర్వాహకులు గురువారం విలేకరులకు తెలిపారు. 14వ తేదీ స్వామి వారికి అభిషేకాలు, 15న గణపతి పూజలు, ఆంజనేయస్వామి గ్రామోత్సవం, 16న 13 రకాల ద్రవ్యాలతో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరుగుతుందన్నారు.

సకాలంలో గుర్తిస్తే అంగవైకల్యం నుంచి కాపాడవచ్చు

రాజుపాలెం నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కుష్టువ్యాధిని సకాలంలో గుర్తిస్తే అంగవైకల్యం నుండి కాపాడవచ్చని డాక్టర్ రవితేజ అన్నారు. జాతీయ కుష్టునివారణ కార్యక్రమంలో భాగంగా రాజుపాలెం పీహెచ్‌సీలో ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ కుష్టువ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదన్నారు. ఈనెల 17నుండి 30వ తేదీ వరకు ఇంటింటికీ వెళ్ళి ప్రతి ఒక్కరినీ పరీక్షించాలన్నారు. అనుమానమున్న వ్యక్తులను గుర్తించి పీహెచ్‌సీకి తరలిస్తే పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పాల్ లోవ, జిల్లా డీపీఎంఓ పాపారావు, ఆరోగ్య పర్యవేక్షకులు జీవనరావు, ఉషారాణి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ప్రమాణ స్వీకారానికి తరలిరావాలి

బెల్లంకొండ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఈనెల 14వ తేదీన అమరావతి మండలం ధరణికోట జ్యోతి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ప్రమాణస్వీకార మహోత్సవం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు అక్కల వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. బెల్లంకొండ మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్‌ఇన్‌చార్జ్‌లు ప్రమాణస్వీకారానికి హాజరుకావాలని కోరారు.

న్యూచిట్యాలలో పారిశుధ్య పనులు

మండలంలోని న్యూ చిట్యాల ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో గురువారం కాలువలపై ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి మురుగు కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించినట్లు పెదకూరపాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎస్ హనుమంతనాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూచిట్యాల ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉండటంతో పారిశుధ్యపనులు చేపట్టామన్నారు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా భావించాలి

పెదకూరపాడు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాలని కాకతీయ కళాశాల ప్రిన్సిపల్ ఈ అశోక్ కుమార్ అన్నారు. కాకతీయ జూనియర్, డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం నాల్గవరోజు కార్యక్రమంలో భాగంగా మండలంలోని లగడపాడు, కస్పానగరంలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలు, ఆరోగ్య ఉపకేంద్రాల్లో, రహదారులపై మొక్కలు నాటారు. కరస్పాండెంట్ బీవీ లలితబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ షేక్ బాబు, ఎంపవరుసు బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

సుబ్బారెడ్డి ఆకాల మృతి వారి కుటుంబానికి, టీడీపీకి తీరని లోటని పార్టీ జిల్లా నాయకుడు ఆర్మీమల్ల రమేష్ అన్నారు. మండలంలోని 75 తాళ్లూరుకి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు చిర్రా సుబ్బారెడ్డి (60) గుండెపోటుతో మృతిచెందారు. గురువారం సుబ్బారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గల్లా బాబురావు, బెల్లంకొండ రాంగోపాలరావు, టీడీపీ మండల నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ, పాటిబండ్ల యోహను, నివాళులర్పించారు.

ఎంఈవో కోటేశ్వరరావుకు సన్మానం

విజయపురిసౌత్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో విజయ్ సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ మాచర్ల ఎంఈవో-1గా బాధ్యతలు స్వీకరించిన కొట్ల కోటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గురువారం ఈ కార్యక్రమం జరిపారు. కార్యక్రమంలో టీడీపీ ముస్లిం మైనార్టీ నేత మస్తాన్, రావుల శ్రీను, కోదండరామనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి

ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ విజయకుమార్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ఎంఈవో-1 కొట్ల కోటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, తరగతి గదులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్పీ మర్రెడ్డి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పాశర్లపాటి రాంచంద్రనాయక్, షేక్ మస్తాన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సేవా పుస్తకాలు, లంచ్ బ్యాగులు అందజేత

దుర్గి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని అడిగొప్పుల, ఓబులేశునిపల్లె, ముటుకూరు, కోలగుట్ల, ధరివేముల, ధర్మవరం ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఎన్జీయూ నేతలు సత్యహర సమాచ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు సేవాపుస్తకాలు, లంచ్‌బ్యాగులు అందించారు. కార్యక్రమంలో పరిటాల అంజనేయులు, చల్లగుండ్ల శ్రీనివాసరావు, శేషగిరిరావు, షేక్ నబీ సాహెబ్, కటకం అవధూత, షేక్ హనీఫా, బూసారి శ్రీనివాసరావు, మంగళనాయక్, బొమ్మ నాగరాజు, ఆర్ చంద్రశేఖరరావు, జె శ్రీనివాసరావు, యు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో గురువారం నాయకులు, సచివాలయం ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. కన్నా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమపథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. వార్డును అభివృద్ధి పథంలో ఉంచేలా చూడాలన్నారు. ప్రభుత్వ పథకాలను సచివాలయ ఉద్యోగులు పారదర్శకంగా అందించాలన్నారు. వార్డు ప్రజల వివిధ సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కన్నా ఆదేశించారు. సమావేశంలో నాయకులు చౌటా శ్రీనివాసరావు, దరువూరి నాగేశ్వరరావు, మస్తాన్‌వలి, నూర్‌బాషా, పూజల వెంకటకోటయ్య ఉన్నారు.

పరామర్శ

టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదానికి గురై సత్తెనపల్లిలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్సపొందుతున్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆసుపత్రికి వెళ్ళి క్షతగాత్రులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

చంద్రవంక వాగులో మొసలి కలకలం



చంద్రవంక వాగులో సంచరిస్తున్న మొసలి

మాచర్ల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణంలోని చంద్రవంక వాగులో గురువారం ఉదయం మొసలి కలకలం సృష్టించింది. వాగులు మొసలి సంచరిస్తుండడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. రామాటాకీస్ లైన్ ప్రాంత ప్రజలు వాగు సమీపంలా వెళ్లిన సమయంలో నీటిలో కదులుతున్న మొసలిని గమనించి అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ శాఖ అధికారి కె వెంకయ్య సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. వాగు, చెరువుల సమీప ప్రాంతాలకు ప్రజలు వెళ్లవద్దన్నారు. బోన్లు ఏర్పాటు చేసి మొసలిని పట్టుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

సత్తెనపల్లి డిపో నుంచి
పంచారామాలకు బస్సులు

సత్తెనపల్లి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మూడో కార్తీక సోమవారం సందర్భంగా ఈనెల 16వ తేదీ రాత్రి సత్తెనపల్లి డిపో నుంచి పంచారామాలకు రెండు బస్సు సర్వీసులు నడపనున్నట్లు సత్తెనపల్లి డిపో మేనేజర్ విజయకుమార్ గురువారం విలేకరులకు తెలిపారు. బస్సులు ఆదివారం రాత్రి బయలుదేరి సోమవారం ఐదు శివక్షేత్రాలను దర్శించుకొని తిరిగి సత్తెనపల్లికి చేరుతాయన్నారు. ఎక్స్‌ప్రెస్‌కు రూ.950, అల్ట్రా డీలక్స్ రూ. 1180 చార్జి వసూలు చేస్తామన్నారు. ఈనెల 18వ తేదీన అరుణాచలంలో గిరి ప్రదక్షిణ సందర్భంగా 16వ తేదీ రాత్రికి సత్తెనపల్లి డిపో నుంచి అరుణాచలంకు సూపర్ లగ్జరీ బస్సు బయలు దేరుతుందన్నారు. కాణిపాకం, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ చూసుకొని అరుణాచలం మీదుగా తిరుగు ప్రయాణంలో కంచి చూసుకొని 19వ సత్తెనపల్లికి వస్తుందన్నారు. రానుపోను బస్సుకు రూ.2500 అని తెలిపారు. సత్తెనపల్లి పరిసర ప్రాంతాల్లోని భక్తులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. వివరాలకు 99592 25429 నెంబరులో సంప్రదించాలన్నారు.

ఎస్సీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



కారంపూడి: ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపనలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

కారంపూడి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎస్సీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలో రూ.15లక్షలతో నూతనంగా నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్, రాము, కటికల బాలకృష్ణ, కల్ల పేరయ్య, సర్పంచ్ సరస్వతి బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం ఉత్తమమైనది

దుర్గి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): దానాల్లో కెల్లా అన్నదానం ఉత్తమమైనదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం దుర్గిలోని శ్రీసత్యసాయి కళ్యాణ మండపంలో భగవాన్ శ్రీసత్యసాయి జాతీయ నారాయణ సేవ అన్నదాన భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు. అనంతరం భోజన శాలను ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జానకి రామయ్య, యువనేత జూలకంటి అక్కిరెడ్డి, చిరుమామిళ్ల కిట్టయ్య, కటుకం రామారావు, సూరేవెంకటేశ్వర్లు, బొజ్జా నరసింహారావు, సింగు నాగేశ్వరరావు, పగడాల చెన్నకేశ్వర్లు, శెట్టిపల్లి నరసింహారావు, కాసుల లచ్చయ్య, బొజ్జా నరసింహారావు, పల్లూరి నాగేశ్వరరావు, రామారావు, వెలిదండి గోపాల్, ఆకుల చెన్నయ్య, కవలవాయి శ్రీనివాసరావు, వెలిదండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న
సర్వేలు పూర్తి చేయాలి

● ఎంపీడీవో విష్ణు చిరంజీవి

మాచవరం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రామ సచివాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో విష్ణు చిరంజీవి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకేవైసీ, కౌశల్యం, స్వమిత్ర తదితర ప్రభుత్వ పథకాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సర్వేలను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది సమన్వయం చేసుకుంటూ నూరుశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి చేయని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఈవోపీఆర్డీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సర్‌పై అవగాహన

రెంటచింతల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఓటర్ల జాబితా 2026కు సంబంధించి సర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై గురువారం తహసీల్దార్ మేరి కనకం అధ్యక్షతన కార్యాలయంలో రాష్ట్ర బీఎల్ఏ ఎన్నికలాధికారి వివేక్ యాదవ్‌తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బీఎల్వోలంతా పాల్గొన్నారు. గతంలో ఓటర్ల జాబితాలో పేరుంటే ఏ కారణంతో తొలగించారు? గ్రామాల వారీగా ఓటర్ల మార్పులు, చేర్పులకు సంబంధించి వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో వీఆర్వోలు పిరామకృష్ణ, పాపారావు, వెంకటేశ్వర్లు, శంకర్‌రెడ్డి న్నారు.

కాకతీయ కమ్మజన సేవాసమితి
వన సమారాధన

అచ్చంపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నిరేశ్వరపాలెం అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీగిరిజా సమేత నీలకంఠేశ్వరస్వామి దేవస్థాన వద్ద గురువారం కాకతీయ కమ్మజన సేవా సమితి ఆధ్వర్యాన కార్తీక వన సమారాధన జరిగింది. మండలం నలుమూలల నుంచి 3 వేల మందికి పైగా సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తెలుగు యువత అధ్యక్షుడిగా
రాంబాబు యాదవ్



రాంబాబు యాదవ్

దుర్గి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): తెలుగు యువత దుర్గి మండల అధ్యక్షుడిగా యెల్లెంటి యున రాంబాబుయాదవ్ నియమితులయ్యారు. గురువారం ఆయన మాట్లాడుతూ తనకు పదవి వచ్చేందుకు సహకరించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఎల్‌వో బాధ్యతల నుంచి
తప్పించండి

● అంగన్‌వాడీ కార్యకర్తల వేడుకోలు



మాట్లాడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

దాచేపల్లి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పలు రకాల యాప్‌లతో, పని ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు బీఎల్‌వోల విధులు మరింత భారంగా మారాయని, బీఎల్‌వో బాధ్యతలు తప్పించాలని కోరుతూ గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అసిస్టెంట్ విజయకుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీల వివరాలు సేకరించడం, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం వంటి సమస్యలతో పనిభారం పెరిగిందన్నారు. ఇవేమీ పట్టని ప్రభుత్వం తమకు అదనపు పనులు అప్పజెప్పడంతో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

25 లోపు పది పరీక్షల ఫీజు చెల్లించాలి

పిడుగురాళ్ల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మార్చి నెలలో జరుగనున్న పది పరీక్షల ఫీజు గడువు ఈ నెల 25వ తేదీ వరకు చెల్లించే అవకాశం వుందని ఎంఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. రూ.50 అపరాధ రుసుంతో డిసెంబరు 3 వరకు, రూ.200 రుసుంతో డిసెంబరు 10వరకు, రూ.500 రుసుంతో డిసెంబరు 15 వరకు ఫీజు చెల్లించవచ్చని ఎంఈవో తెలిపారు.

నేటి ఎస్ఏ-1 పరీక్ష వాయిదా

దాచేపల్లి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 14వ తేదీన నిర్వహించాల్సిన ఎస్ఏ-1 పరీక్షను వాయిదా వేసినట్లు దాచేపల్లి ఎంఈవో పిచ్చారావు గురువారం తెలిపారు. ఈ పరీక్షను ఈనెల 15వ తేదీన 1నుంచి 5వ తరగతి వారికి, 20 తేదీన 6నుంచి 10వ తరగతి వారికి నిర్వహించనున్నట్టు చెప్పారు. గ్రంథాలయ వారోత్సవాలను నేటినుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇంటి పన్ను బకాయిలపై దృష్టి పెట్టాలి

● డీడీవో డి.గబ్రూనాయక్



కార్యదర్శులతో సమావేశమైన డీడీవో డి.గబ్రూనాయక్

రెంటచింతల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఇంటి పన్ను బకాయిల వసూలుపై సిబ్బంది దృష్టి పెట్టాలని లేని పక్షంలో పాలన కుంటుపడి పోతుందని గురజాల డివిజన్ డీడీవో డి.గబ్రూనాయక్ ఆదేశించారు. గురువారం రెంటచింతలలో కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వమిత్ర, కౌశలం, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. రెంటచింతలలో ఇంటిపన్ను బకాయిలు రూ.29లక్షలు, 34వ వార్డులో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.45 లక్షల్లో 96వేలు వసూలు చేయాల్సి ఉంద న్నారు. సమావేశంలో కార్యదర్శులు శ్రీకాంత్‌రెడ్డి, వెంకయ్య, నరసింహరాజు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక



ఎన్జీవోస్ అసోసియేషన్ నూతన పాలకవర్గం

పెదకూరపాడు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ పెదకూరపాడు తాలూకా యూనిట్ ఎన్నికలు గురువారం పెదకూరపాడులోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా పి.వెంకట్రావు, ఉపాధ్యక్షులుగా జేతు సుధీర్, టీ రత్నరాజు, కె.విలియమ్‌కుమార్, కార్యదర్శిగా కె.శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శులుగా కే రామచంద్రవరప్రసాద్, కె.కృష్ణకిషోర్, పి.ఉదయలక్ష్మి, ఎం సునీల, కోశాధికారిగా జి.మధుబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా ఈవీ అప్పారావు, అంబేద్కర్ వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్జీవోస్ అసోసియేషన్ సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాసరావు, శ్యాంసుందర్, శ్రీనివాసరావు, శేఖర్, నాగూర్ షరీఫ్, రామకృష్ణ, నాగేశ్వరరావు, మణిరావు, విజయకుమార్, ఆర్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

నకరికల్లు, బెల్లంకొండ, మాచర్ల రూరల్, అచ్చంపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14వ తేదీ నుంచి నకరికల్లులోని శాఖా గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు ఆయా శాఖల గ్రంథాలయ అధికారులు తెలిపారు. 15వ తేదీన పుస్తక ప్రదర్శన, 16న ప్రముఖ వ్యక్తులను స్మరించుకోవడం, 17న కవి సమ్మేళనం, 18న వ్యాసరచన, క్విజ్ పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముగింపు సమావేశంలో విజేతలకు బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు.

స్థానిక ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటుదాం



సీనియర్ నేతలు నాగయ్య, ధామస్‌లను సన్మానిస్తున్న టీడీపీ మండల నేతలు

రెంటచింతల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పార్టీ నేతలంతా ఐక్యంగా స్థానిక ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుదామని టీడీపీ మండల అధ్యక్షుడు సిహెచ్ అక్కిరెడ్డి అన్నారు. గురువారం టీడీపీ సీనియర్ నేతలు కావూరి నాగయ్య, గోలి థామస్‌లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అక్కిరెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఒకరు ఎక్కువ మరొకరు తక్కువనేది ఉండదని స్పష్టం చేశారు. సమిష్టిగా పనిచేసి నియోజకవర్గంలో పార్టీలో యువ రక్తాన్ని ఎక్కించాలని ప్రయత్నిద్దామన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు జి.నుమంతరెడ్డి, సొసైటీ చైర్మన్ అల్లం నాగలక్ష్మి బ్రహ్మారెడ్డి, ఎం.శౌర్రెడ్డి, బి.రామకృష్ణ, పొట్ల సైదారావు, కోర్ల అంజి, కనకయ్య, సామ్యేల్, సురేష్, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ రహదారులకు రూ.10కోట్ల నష్టం

● డీఈ రమణయ్య



తుఫానుకు దెబ్బతిన్న తుమ్మకోట రోడ్డును పరిశీలిస్తున్న ఆర్అండ్‌బీ డీఈ రమణయ్య, ఏఈ యూసఫ్

రెంటచింతల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గత నెలలో సంభవించిన మొంథా తుఫాన్ వల్ల మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆర్అండ్‌బీ రహదారులు ఛిద్రమయ్యాయని భారీ నష్టం సంభవించిందని ఆర్అండ్‌బీ డీఈ బీవీ రమణయ్య చెప్పారు. గురువారం దెబ్బతిన్న రహదారులను ఏఈ యూసఫ్‌తో కలిసి పరిశీలించారు. జంక్షన్ నుంచి సత్రశాల, తుమ్మకోట, రెంటచింతల నుంచి రెంటాల, మిట్టగుడిపాడు నుంచి సమాధానం పేట వెళ్లే రహదారులను పరిశీలించి రూ.10 కోట్ల మేర నష్టం జరిగినట్లు చెప్పారు. అద్దరోడ్డు నుంచి మంచికల్లు గ్రామంలోకి వెళ్లే రహదారికి 3 కిమీ 300 మీటర్లకు గాను రూ.కోటి 80లక్షల పనులకు ఈ నెల 21న టెండర్ వేస్తారన్నారు. పాలువాయి, పశర్లపాడు గ్రామాల మధ్యనున్న పిల్లి వాగును పరిశీలించారు. నష్టం వివరాలను సమగ్రంగా అంచనా వేసి ఈఎన్‌సీ వివేకానందరెడ్డికి నివేదికను అందజేస్తామని పేర్కొన్నారు.

సేంద్రియ పద్ధతిలో భూసారాన్ని పెంపొందించుకోవాలి

సత్తెనపల్లి రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పచ్చిరొట్ట పైరైనాను, పంట అవశేషాలను కుళ్లబెట్టడం వంటి సేంద్రియ పద్ధతులతో భూసారాన్ని పెంచుకోవాలని జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి ఎం.అరుణ అన్నారు. జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని గుడిపూడిలో భూమి ఆరోగ్యం, భూసారం పెంపుపై రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సత్తెనపల్లి ఏడీఏ బీరవిబాబు మాట్లాడుతూ పత్తి సాగుచేసే రైతులు తమ వివరాలను రైతుసేవాకేంద్రాలలో సీఎం యాప్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. తద్వారా సీసీఐ కొనుగోలు కేంద్రాలలో తమ పత్తిని అమ్ముకోవచ్చన్నారు. సమావేశంలో ఏఓ సుబ్బారెడ్డి, ఏఈఓ ఏసోబు, గుడిపూడి పీఏసీఎస్ చైర్ పర్సన్ గడ్డె అప్పారావు, లగడపాటి గుణనన, రామారావు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వినియోగంతో
జీవితం అంధకారం

ముప్పాళ్ల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మత్తుపదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని ఎస్ఐ అనీల్ కుమార్ అన్నారు. ముప్పాళ్ల జడ్పీ హైస్కూల్‌లో బాలికల ఆత్మరక్షణ, యాంటీ డ్రగ్, సైబర్ నేరాలు, నేరాలపై విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం, గుట్కా, గంజాయి వినియోగం వలన శరీరంలోని అవయవాలు పూర్తిగా దెబ్బతింటాయన్నారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి ఫోన్‌వస్తే వారితో మాట్లాడడం, ఓటీపీ లు చెప్పడం చేయవద్దన్నారు. అలాంటి నంబర్లు వస్తే పోలీసులను సంప్రదించాలన్నారు. బాలికల అక్రమరవాణాకు పాల్పడినవారిని కఠినంగా శిక్షిస్తామన్నారు.

15 నుంచి అన్ని వార్డుల్లో
కుళాయి కనెక్షన్ మేళా

సత్తెనపల్లి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): 15 నుంచి అన్ని వార్డుల సచివాలయాలు, పురపాలక సంఘంలో కుళాయి కనెక్షన్ల కోసం ప్రత్యేక మేళాలు నిర్వహించనున్నట్లు మునిసిపల్ కమిషనర్ ఆనందబాబు గురువారం తెలిపారు. పట్టణంలోని అర్హులైన ప్రజల నుంచి డీపీఎల్ కుళాయికనెక్షన్ కొరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. 15 రోజుల్లో మంజూరికి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. తెల్లరేషన్‌కార్డు కలిగి, ఇంటిపన్ను రూ.500 కడుతున్నవారికి బీపీఎల్ కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. మంచినీటి కుళాయి కనెక్షన్ లేని వారంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పూలే రెసిడెన్షియల్ పాఠశాలకు స్థల సేకరణ



పాఠశాల భవనానికి సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

దాచేపల్లి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): దాచేపల్లిలోని మహాత్మా జ్యోతిరావుపూలే ప్రభుత్వ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలానికి కొలతలు, హద్దులు వేసే ప్రక్రియను చేశారు. గురువారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాలతో రెవెన్యూ అధికారులు దాచేపల్లి నుంచి మాదినపాడు వెళ్లే రహదారిలో ఉన్న కోలా కుటుంబ సభ్యులు ఇచ్చిన 14 ఎకరాల స్థలంలో 5 ఎకరాలు పూలే రెసిడెన్షియల్ పాఠశాలకు కేటాయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పరమేశ్వరరావు, సర్వేయర్ వాహా శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.





కార్డులు తీసుకోకపోతే అంతే..!

- మిగిలిన వాటిని వెనక్కి పంపనున్న అధికారులు
- లబ్ధిదారులు రేషన్ కార్డులు కోల్పోయే పరిస్థితి
- ఇప్పటికే 85 శాతం స్మార్ట్ కార్డుల పంపిణీ



సత్తెనపల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన నేపథ్యంలో పాత రేషన్ కార్డులకు స్వస్తి పలికింది. ఇదే క్రమంలో రాజముద్రతో క్యూఆర్ కోడ్, కుటుంబ పెద్ద ఫోటో తదితర సమగ్ర వివరాలతో కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టింది. పల్నాడు జిల్లాలో ఇప్పటికే 85 శాతానికి పైగా స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తయింది. ఇంకా 85,993 కార్డుదారులకు కార్డులు అందాల్సి ఉంది. కార్డుదారులు త్వరపడి తమ కార్డులను తీసుకోకపోతే అవి వెనక్కి వెళ్ళే అవకాశం ఉంది. ఈ నెలాఖరుకు మిగిలిన కార్డుదారులు ఆయా స్మార్ట్‌కార్డులు తీసుకోవాలి, వివిధ కారణాల నేపథ్యంలో ఎవరైనా తీసుకోకపోతే అధికారులు వాటిని వెనక్కి పంపుతారు. దీంతో లబ్ధిదారులు కార్డును కోల్పోయే అవకాశం ఉంది. ఇప్పటికీ 85 శాతం స్మార్ట్‌కార్డుల పంపిణీ పూర్తి కాగా మరో 15 శాతం మందికి కార్డులు అందజేయాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. కొందరు ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వలస వెళ్లారని, కొన్ని ఇతర కారణాల వల్ల పంపిణీలో కొంత జాప్యం జరిగిందని అంటున్నారు. కార్డులోని లబ్ధిదారుల్లో ఎవరైనా వచ్చి కార్డు తీసుకునే వెసులుబాటును కల్పించామని అధికారులు చెబుతున్నారు. కాగా, లబ్ధిదారులు స్మార్ట్ కార్డులు తీసుకోకపోతే అధికారులు వాటిని వెనక్కి పంపుతారు. భవిష్యత్తులో ఆయా లబ్ధిదారులు రేషన్ కార్డులు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. లబ్ధిదారులు వీలైనంత త్వరగా స్మార్ట్‌కార్డులను తీసుకువెళ్ళటం మంచిదని అధికారులు చెబుతున్నారు. ఇటు అధికారులు, అటు లబ్ధిదారులు అప్రమత్తమై స్మార్ట్‌కార్డుల పంపిణీ వంద శాతం పూర్తయ్యేలా చూడాల్సిన అవసరం ఉంది.

రేషన్ బియ్యం పట్టివేత

చేబ్రోలు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మంచాల గ్రామం అడ్డరోడ్డు వద్ద పోలీసులు తెల్లవారు జామున వాహనాలను తనిఖీ చేస్తుండగా భారీగా రేషన్ బియ్యం పట్టుబడింది. పొన్నూరు మండలం కసుకూరు గ్రామానికి చెందిన డీలర్ నుంచి 79 బస్తాల రేషన్ బియ్యాన్ని ట్రాలీ వాహనంలో చుండూరు మండలంలోని సుబ్బారావుకు చెందిన రైస్ మిల్‌కు తరలిస్తుండగా చేబ్రోలు ఎస్‌ఐ వీరనారాయణ తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ ఘటనలో డ్రైవర్ కె. రమేష్, వాహన యజమాని కత్తి రమేష్, బియ్యం కొనుగోలు దారుడు పొన్నూరుకు చెందిన రబ్బాని, విజయ్‌కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): దుగ్గిరాల యార్డులో గురువారం జరిగిన వేలంలో 831 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ. 11,900, గరిష్ఠధర రూ. 13,521, మోడల్‌ధర రూ.12,350 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.11,900, గరిష్ఠధర రూ.13,521, మోడల్‌ధర రూ. 12,350 పలికాయి.

నవభారత నిర్మాత నెహ్రూపై విమర్శలు తగవు

- మాజీ ఎంపీ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి



ప్రసంగిస్తున్న మాజీ ఎంపీ తులసిరెడ్డి, వేదికపైన లక్ష్మణరావు తదితరులు

గుంటూరు కార్పొరేషన్, నవంబరు13 (ఆంధ్రజ్యోతి): భారత్ సమగ్రాభివృద్ధికి పునాదులు వేసిన నవభారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూపై విమర్శలు చేయడం తగదని, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలను గౌరవించే ఆర్.ఎస్.ఎస్ లాంటి సంస్థలు సోషల్ మీడియాలో నెహ్రూను వ్యక్తిగతంగా తప్పు పట్టడం దురదృష్టకరమని మాజీ ఎంపీ, ఏపీ కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో దేశ ప్రగతిలో నెహ్రూజీ పాత్ర అనే అంశంపై జరిగిన చర్చా గోష్టిలో ప్రధాన వక్తగా ఆయన పాల్గొన్నారు. నెహ్రూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టి.. పంచవర్ష ప్రణాళికలను అమలు చేసి, అతి పేదరికంలో ఉన్న భారత్‌ను ముందుకు నడిపిన మహనీయుడని కొనియాడారు. అమెరికా, రష్యా కూటముల వైపు మొగ్గకుండా అలీన ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రపంచ నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ.. సామాజిక మధ్యమాలలో నెహ్రూ గురించి 79 తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారన్నారు. నెహ్రూకు షేక్ అబ్దుల్లా, మహరాజ హరిసింగ్‌తో గల సత్సంబంధాల వల్ల నేడున్న జమ్మూ కశ్మీర్ ను కాపాడుకోగలిగామన్నారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ.. ఐఐటీ, ఐఐఎం, ఇస్రో, ఎయిమ్స్ , సీఎస్ఐఆర్, డీఆర్డీఓ, ఆర్ఈసీ లాంటి విద్య పరిశోధన సంస్థలను, నాగార్జునసాగర్, హీరాకుడ్, భాక్రానంగల్ లాంటి బహుళార్థ సాధక నీటి ప్రాజెక్టులను, బీహెచ్ఈఎల్, ఐడీపీఎల్, సెయిల్, కోల్ ఇండియా లాంటి పారిశ్రామిక సంస్థలను ప్రారంభించి అభివృద్ధి చేసి దేశం వేగంగా పయనించడానికి నెహ్రూ కారణ భూతుడైనాడని తెలిపారు. సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఏఎన్‌యూ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రంగయ్య, కేంద్రీయ విశ్వవిద్యాలయ పూర్వ ఆచార్యులు కొండవీటి చిన్నయసూరి, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్. సుబ్రహ్మణ్యం, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయ రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకుడు కొరివి వినయ్ కుమార్, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు , రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాల్, తెలుగు సాహితీవేత్త వి. సింగారావు, సీనియర్ జర్నలిస్ట్ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

అక్క కొడుకుని కాపాడబోయి..యువతి మృతి


కోటా మల్లేశ్వరి (ఫైల్ ఫోటో)

వినుకొండటౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అక్క కొడుకుని కాపాడే క్రమంలో చెరువులో పడి యువతి మృతి చెందిన ఘటన.. విష్ణుకుండి నగర్ సమీపంలోని గాయత్రి నగర్‌లో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం మేరకు పదేళ్ల క్రితం తెలంగాణకు చెందిన మృతురాలు తండ్రి కోటా రాములుతో పాటు మరో నాలుగు కుటుంబాలకు చెందిన వారంతా వినుకొండ వచ్చి గాయత్రి నగర్‌లో పరదాలు వేసుకుని, మేకలు మేపుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకలను మేపుతూ చేతులకు అయిన మట్టిని కడుక్కునేందుకు గాయత్రీ నగర్‌లోని చెరువులోకి దిగి చితకాయల శివ ప్రమాదశాత్తు జారి పడిపోయాడు. బహిర్భూమికి వెళ్లిన కోటా మల్లేశ్వరి (19) (శివకు పిన్ని వరుస) ఇది గమనించి తన చున్ని సాయంతో శివను కాపాడే ప్రయత్నం చేసింది. అయితే.. మల్లేశ్వరి జారి చెరువులో పడిపోవడంతో.. నీటిలో మునిగి బయటకు రాలేకపోయింది. ప్రమాదం నుంచి బయట పడిన శివ కేకలు వేయడంతో సమీపంలోని స్థానికులు వచ్చి కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి యువతిని రక్షించి.. చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు. అప్పటికే యువతి పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. నీరు అధికంగా తాగడంతో మల్లేశ్వరి మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వినుకొండ ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అచ్చంపేట పీఏసీఎస్‌లో..
రూ.2.60 లక్షల నగదు మాయం

అచ్చంపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అచ్చంపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రూ.2.60 లక్షల నగదు మాయమైన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత శనివారం కౌంటర్‌లో ఉన్న ఎరువు, పొదుపు నగదు మాయమైంది. ఈ నేపథ్యంలో గత సోమవారం ఉదయం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో వచ్చి పీఏసీఎస్ కార్యాలయంలో విచారించారు. మాయమైన నగదులో కొంతమేర నగదు వసూలు చేసినట్లు సొసైటీ అధ్యక్షుడు కొప్పురావూరి కోటేశ్వరరావు గురువారం తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు విచారిస్తున్నారు.

ప్రీ ఆర్డీసీకి ఏఎన్‌యూ విద్యార్థిని

ఏఎన్‌యూ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సీఎస్ఈ మూడవ సంవత్సరం ఎన్‌సీసీ క్యాడెట్ ఎస్.హర్షిత శివాని సికింద్రాబాద్‌లో జరగనున్న ప్రీ ఆర్డీసీ(రిపబ్లిక్ డే క్యాంప్) శిబిరానికి ఎంపికైంది. గుంటూరు గ్రూప్ తరఫున 25(ఏ) బెటాలియన్ ఇంటర్ గ్రూప్ పోటీల్లో (ఐజీసీ) కేటగిరీలో ప్రతిభ కనబరిచి ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా వీసీ కె.గంగాధరరావు, రెక్టార్ శివరామ్ ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం హర్షిత శివానిని అభినందించారు.

రైల్వే డీసీఎం కమలాకర్‌బాబు విజయవాడకు బదిలీ



డీసీఎం కమలాకర్‌బాబుని సత్కరిస్తున్న కమర్షియల్ విభాగం ఉద్యోగులు

గుంటూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.కమలాకర్‌బాబు విజయవాడ డివిజన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు రైల్వే బోర్డు నుంచి ఉత్తర్వులు జారీ కాగా ఆయన గురువారం తన బాధ్యతల నుంచి రిలీవింగ్ అయ్యారు. ఈ సందర్భంగా పట్టాభిపురంలోని రైల్ వికాస్ భవన్‌లో ఆయనకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ డీసీఎంగా కమలాకర్‌బాబు డివిజన్‌లో రెవెన్యూ అభివృద్ధికి, ప్రయాణీకుల సౌకర్యాలు మెరుగుపరచడానికి విశేషంగా కృషి చేశారన్నారు. కమలాకర్‌బాబు మాట్లాడుతూ తనకు విధి నిర్వహణలో సహకరించిన అధికారులు, ఉద్యోగులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎం వినయ్‌కాంత్, కమర్షియల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

పీఎఫ్ సమస్యలను
పది రోజుల్లో పరిష్కరించాలి

- లేదంటే జడ్పీ కార్యాలయం ఎదుట ఆందోళన:ఏపీటీఎఫ్


జడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినాకు వినతి పత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నేతలు

గుంటూరు సిటీ/ గుంటూరు (విద్య) నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ క్యాడర్ల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండలవిద్యాశాఖాధికారుల పీఎఫ్ సమస్యలు పది రోజుల్లో పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు డిమాండ్ చేశారు. పది రోజుల్లో పీఎఫ్ సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. గురువారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, డిప్యూటీ సీఈవో కృష్ణను కలిసిన ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బసవలింగారావు మాట్లాడుతూ, గత తొమ్మిది నెలలుగా పీఎఫ్ సమస్యలు పరిష్కరించకుండా ఫైల్స్ పక్కన పడేశారని ఆరోపించారు. క్లోజర్ క్లియరెన్స్, మిసింగ్ క్రెడిట్స్ అప్‌డేషన్‌లో కార్యాలయ సిబ్బంది జాప్యం వల్ల పదవీ విరమణ చేసిన, చేయబోయే ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారన్నారు. మిస్సింగ్ క్రెడిట్స్‌ను అప్డేట్ చేయకుండా ఖాతాలో ఉన్నవరకు ఇస్తే సరిపోతుందని అన్నారు. కాని భవిష్యత్తులో తేడా అమౌంట్‌కు క్లెయిమ్ చేయబోమని సెల్ఫ్ డిక్లరేషన్‌ను ఉపాధ్యాయుల నుంచి బలవంతంగా తీసుకుంటున్నారని, అలాంటి అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, డిప్యూటీ సీఈవో కృష్ణ ఉపాధ్యాయ సంఘం నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.నాగశివన్నారాయణ, జిల్లా కార్యదర్శి జి.దాస్, జిల్లా పూర్వ ప్రధానకార్యదర్శి ఎమ్.హనుమంతరావు, జిల్లా కౌన్సిలర్లు ఆర్.బాలరాజు, కృష్ణారావు, జహంగీర్, కుంబా శ్రీనివాస్, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య రత్నషీలామణికి ఘన సత్కారం


రత్నషీలామణిని సత్కరిస్తున్న వర్సిటీ సిబ్బంది

ఏఎన్‌యూ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఉన్నత విద్యామండలి నూతన ఉపాధ్యక్షురాలిగా ఎంపికైన ఆచార్య కె.రత్నషీలామణికి ఏఎన్‌యూలో గురువారం ఘనంగా సత్కారం జరిగింది. సన్మాన కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య గంగాధరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభకు ఏఎన్యూ పరీక్షల నియంత్రణ అధికారి ఏ.శివప్రసాదరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కే.గంగాధరరావు మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అభివృద్ధిలో ఆచార్య కే.రత్నషీలామణి కీలకపాత్ర పోషించారన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఏఎన్యూ తాత్కాలిక రెక్టర్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, మరొక గౌరవ అతిథి రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఏఎన్యూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్ కుమార్, ఏఎన్యూ పాలకమండలి సభ్యుడు ఆచార్య జగదీష్ నాయక్, ఆచార్య సుమంత్ కుమార్, ఓఎస్డీ ఆచార్య రవికుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తేజోమూర్తి, పరీక్షల నియంత్రణ అధికారి ఏ.శివప్రసాదరావు, ఉద్యోగులు నాగలక్ష్మి, డిఈఈ వెంకటేశ్వరరావు, కనకరాజు, పరిశోధకులు ఆచార్య రత్నషీలామణి సేవలను కొనియాడారు.

గుంటూరు విద్యార్థి ఆత్మహత్య ఘటనలో
8 మంది సీనియర్లపై కేసు

- క్యాంపస్‌లో తల్లిదండ్రులు, విద్యార్థుల ఆందోళన
- బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్
- ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్, పోలీసుల జోక్యం
- ఆ ఎనిమిది మంది విద్యార్థుల సస్పెన్షన్


ఆందోళన చేస్తున్న సృజన్ కుటుంబ సభ్యులు, విద్యార్థులు


విద్యార్థులతో మాట్లాడుతున్న పోలీసు అధికారులు

ఎచ్చెర్ల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఎచ్చెర్ల మండలం ఎస్.ఎం.పురంలోని ఆర్జీయూకేటీ (శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్) బీటెక్ విద్యార్థి ఆత్మహత్య ఘటనలో ఎనిమిది సీనియర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. గుంటూరుకు చెందిన ప్రత్తిపాటి సృజన్(20) ఇక్కడ ఇంజనీరింగ్ ఈఈఈ బ్రాంచ్‌లో తృతీయ సంవత్సరం చదువుతూ.. బుధవారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. సృజన్ తల్లిదండ్రులు జ్యోతి, శివకృష్ణప్రసాద్ గురువారం ఉదయం 6 గంటలకు క్యాంపస్‌కు చేరుకున్నారు. తన కుమారుడి మృతికి క్యాంపస్‌లో పర్యవేక్షణ లోపమే కారణమని బోరున విలపించారు. తమకు న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు. విద్యార్థులు కూడా వారిని ఓదార్చే ప్రయత్నం చేస్తూ.. క్యాంపస్ డైరెక్టర్ కార్యాలయం బయట బైటాయించి ఆందోళన చేపట్టారు. 'కొంతమంది సీనియర్ విద్యార్థుల వేధింపుల వల్లే మా కుమారుడు మృతి చెందాడు. ఆత్మహత్యకు గల కారణాలను పూర్తిస్థాయిలో వెలికితీయాలి. బాధ్యులను కఠినంగా శిక్షించాల'ని సృజన్ తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద, జేఆర్‌పురం సీఐ ఎం.అవతారం, ఎస్‌ఐలు వి.సందీప్‌కుమార్, జి.లక్ష్మణరావు, వై.మధుసూదనరావు పోలీసు బలగాలతో క్యాంపస్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. డీఎస్పీ వివేకానంద మాట్లాడుతూ మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని, చట్టం ముందు అందరూ సమానమేన్నారు.

● సృజన్ ఆత్మహత్యకు కారణమని ఆరోపిస్తూ మృతుడి తల్లి చేసిన ఫిర్యాదు మేరకు నాలుగో సంవత్సరం చదువుతున్న వివిధ బ్రాంచ్‌లకు చెందిన 8 మంది విద్యార్థులను పోలీసులు ఎచ్చెర్ల పోలీసుస్టేషన్‌కు తరలించారు. వీరిపై 108 బీఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శ్రీకాకుళం సర్వజనాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో ఆందోళనకారులు కొంతమేరకు శాంతించారు. ఉదయం 11 గంటల తర్వాత విద్యార్థులు ఎవరి తరగతులకు వారు వెళ్లిపోయారు.

నిజనిర్ధారణకు అంతర్గత కమిటీ

ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో విద్యార్థి సృజన్ ఆత్మహత్యపై విచారణకు యూనివర్సిటీ అధికారులు అంతర్గత కమిటీని నియమించారు. కమిటీ సూచనల మేరకు 8 మంది విద్యార్థులను తక్షణమే సస్పెన్షన్ చేశామని వర్సిటీ అధికారులు ప్రకటించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ డాక్టర్ సండ్ర అమరేంద్రకుమార్ క్యాంపస్‌కు చేరుకుని విద్యార్థులు, అధికారులు, అధ్యాపకులతో మాట్లాడి పరిస్థితి చక్కదిద్దే ప్రయత్నం చేశారు.

న్యాయం చేయాలి

గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని, ఈ సంఘటనకు బాధ్యులైనవారిపై చర్యలు చేపట్టాలని ఆర్జీయూకేటీ క్యాంపస్ అధికారులను కలిసి కోరామని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు డి.చంద్రశేఖర్, చిత్రిరాజు తెలిపారు. దళిత సంఘ నేతలు ముంజేటి కృష్ణమూర్తి, వై.గురుమూర్తి, జి.యోగేశ్వరరావు, బి.శశిభూషణరావు తదితరులు మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులను కోరారు.

ఎస్సీ వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్


భోజనం నాణ్యతను పరిశీలిస్తున్న కలెక్టర్ అన్సారియా

గుంటూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ బంగ్లా రోడ్డులో ఉన్న పరివర్తన ఎస్సీ విద్యార్థినుల సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సందర్శించారు. గురువారం 'ఆంధ్రజ్యోతి'లో 'హాస్టల్‌లో.. ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్లు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ స్పందించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని తొలుత తనిఖీ చేశారు. స్వయంగా తిని రుచిని, నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడారు. మంచి ఆశయంతో లక్ష్య సాధన దిశగా జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలని సూచించారు. చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని అందుకు తగిన ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశ కీలకమైందని ఇటువంటి సమయంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. చదువుపై దృష్టి పెట్టడం వల్ల ఉన్నత స్థానాలకు చేరవచ్చని, సమాజంలో మంచి హోదాతో పాటు సమాజ హితానికి పాటు పడే అవకాశం కలుగుతుందని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యూ.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు


కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ

గుంటూరు (విద్య), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ గురువారం తెలిపారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో కార్యక్రమాలు నిర్వహించనునట్లు వెల్లడించారు. గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు జిల్లా గ్రంథాలయ సంస్థలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసి పుస్తక పఠన ప్రాముఖ్యత వివరణ, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల జీవిత చరిత్రల వివరణ, 17న కవి సమ్మేళనం, పుస్తక పఠనం, గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి రచయితల ద్వారా వివరణ, 18న పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన, క్రీడా పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రకాశం బ్యారేజి వద్ద తగ్గిన వరద ఉధృతి


ప్రకాశం బ్యారేజ దిగువకు విడుదలవుతున్న కృష్ణానది వరదనీరు

తాడేపల్లి టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల తగ్గించడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ఉధృతి స్వల్పంగా కొనసాగుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టుతో పాటు ప్రధాన వాగుల నుంచి 17,731 క్యూసెక్కుల వరద నీరు గురువారం ఇన్‌ఫ్లోగా నమోదవుతుండగా 7,250 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా తూర్పు డెల్టా కాలువకు 5,246 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 5,009 క్యూసెక్కులు, గుంటూరు చానల్‌కు 226 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు జేఈ తెలిపారు.

సాగర్ ప్రాజెక్టులో 305.68 టీఎంసీలు..

విజయపురిసౌత్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం గురువారం నాటికి 587.30 అడుగులు ఉంది. ఇది 305.68 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10వేల క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 4,160 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 12,627 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 600 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సి ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 27,687 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 27,687 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతలలో..

అచ్చంపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో గురువారం 43.06 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్ట్ ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 10,544 క్యూసెక్కుల నీరు పులిచింతలకు వచ్చి చేరుతోందని చెప్పారు. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 7,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా 400 క్యూసెక్కులు, మొత్తంగా 8 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నట్లు ఏఈ తెలిపారు.

వితండ వివాదం!

- మిర్చి లారీల అడ్డగించిన.. యూనియన్ నాయకులు
- సౌత్ డీఎస్పీ, మిర్చి యార్డు సెక్రటరీకి ఎక్స్‌పోర్టర్ల ఫిర్యాదు


లాల్‌పురం వై-జంక్షన్ సమీపంలో మిర్చి లారీని అడ్డుకొన్న యూనియన్ నాయకులు

గుంటూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): బంగ్లాదేశ్ బోర్డర్‌కు గుంటూరు నుంచి లోడింగ్ అయిన మిర్చి లారీలను యూనియన్ నాయకులు అడ్డుకొన్నారు. గురువారం రాత్రి యూనియన్‌కు చెందిన కొంతమంది కార్లలో వచ్చి లాల్‌పురం వైజంక్షన్, అంకిరెడ్డిపాలెం రోడ్డు సమీపంలో రెండు లారీలను అడ్డుకొని లారీ బ్రోకర్లు, డ్రైవర్లను పరుష పదజాలంతో దూషించారు. బయట నుంచి వచ్చిన లారీలను కిరాయికి పెట్టడానికి మీరెవరూ అంటూ వితండవాదం చేశారు. బంగ్లాదేశ్ బోర్డర్‌కు తమ యూనియన్ లారీలనే కిరాయికి పెట్టుకోవాలని హుకూం జారీ చేసి.. రెండు లారీలను కదలనీయకుండా అడ్డుపడ్డారు. దీంతో మిర్చి ఎగుమతిదారులు చేసేది ఏమిలేక సౌత్ డీఎస్పీతో పాటు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎ.చంద్రిక దృష్టికి తీసుకెళ్లారు. ఇలాగైతే తాము జీఎంసీ పరిధిలో వ్యాపారం చేయలేమని చెప్పారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11226, 99854 11220
99852 07026

బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకోండి: కమిషనర్

చిలకలూరిపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలో 1985 జనవరి 1 నుంచి ఈ ఏడాది ఆగస్టు 31కి ముందు నిర్మించిన అక్రమ కట్టడాలను అపరాధ రుసుం చెల్లించి క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు గురువారం ప్రజలను కోరారు. జీవో జారీ అయిన తేదీ నుంచి 120రోజుల లోపు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలిపారు. నివాస భవనాల ఎత్తు 18మీటర్లకు, వాణిజ్య భవనాల ఎత్తు15 మీటర్లకు మించినట్లయితే ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తప్పుడుసమాచారంతో దరఖాస్తులు చేసే ఇంజనీర్ల లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు.

మోడల్ పాఠశాలలో కొండచిలువ కలకలం



మోడల్ పాఠశాలలో కనిపించిన కొండ చిలువ

నాదెండ్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): చిరుమామిళ్ల గ్రామంలోని మోడల్ పాఠశాల ప్రాంగణంలో గురువారం కొండ చిలువ కనిపించటంతో కలకలం రేపింది. ఉదయం 10గంటల సమయంలో ప్రాంగణంలోని సిమెంటు రోడ్డుపైకి సుమారు 10అడుగుల పొడవు కలిగిన కొండచిలువను విద్యార్థులు గమనించారు. భయంతో కేకలు వేయగా గ్రామస్తులు పామును పట్టే లక్ష్యయ్యను పిలిపించారు. ఆయన దానిని గోతంలో బంధించి దూరంగా తీసుకెళ్లి వదిలేశాడు. పాఠశాల సమీపంలో దట్టమైన పొదల నుంచి కొండచిలువ ప్రాంగణంలోకి వచ్చినట్లుగా అనుమానిస్తున్నారు.

ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల, ఎన్ఆర్ యూనివర్శిటీ మధ్య అవగాహన

నరసరావుపేట టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల, వరంగల్ ఎన్ఆర్ యూనివర్శిటీల మధ్య విద్యా, పరిశోధన, ఆవిష్కరణ రంగాలలో పరస్పర సహకారం కోసం అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందని ఈశ్వర్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీ నాగమల్లేశ్వరరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ యూనివర్శిటీ సహకారాలు, ఆవుట్‌రీచ్ విభాగం డీన్ డాక్టర్ బాలాజీ మారం మాట్లాడుతూ ఇలాంటి విద్యాసంస్థల భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు కొత్త అవకాశాలు, పరిశోధనలో నూతన ఆవిష్కరణలు, గ్లోబల్ స్థాయి పరిజ్ఞానం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీమ్ మొహిద్దీన్, ఎండీ డాక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా, కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ షేక్ బషిరా. ఐఐసీ కన్వీనర్ డాక్టర్ షేక్ ముజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి హెచ్‌ఎంపై ఉపాధ్యాయుడి దాడి

నాదెండ్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నాదెండ్ల మండలం చిరుమామిళ్లలోని ఏపీ మోడల్ పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడిపై అదే పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు దాడి చేశాడు. ఈ ఘటన బుధవారం జరగగా గురువారం వెలుగులోకి వచ్చింది. విద్యార్థుల ఎదుట జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రిన్సిపాల్ బయట విధులలో ఉండగా ఇన్‌చార్జి హెచ్‌ఎం ఇన్విజిలేషన్ చేస్తున్నాడు. ఇన్విజిలేషన్ విషయమై మరొక ఉపాధ్యాయుడితో మాట్లాడుతూ నవ్వుకన్నారు. తనను చూసే నవ్వుకుంటాన్నారని భావించిన ఆ ఉపాధ్యాయుడు ఇన్‌చార్జి హెచ్‌ఎంపై దాడిచేశాడు. రైటింగ్ ప్యాడ్‌తో కొట్టడంతో చేతికి గాయమైంది. చికిత్సకోసం ఇన్‌చార్జి హెచ్‌ఎం నరసరావుపేటలోని ఆసుపత్రికి వెళ్లారు. ఈ విషయమై సమాచారం తెలుసుకున్న ప్రిన్సిపాల్ విద్యాశాఖ ఆర్జేడీతోపాటు జిల్లా విద్యాశాఖాధికారిణికి ఆధారాలతో కూడిన నివేదికను పంపినట్లు తెలియవచ్చింది. దాడిచేసిన ఉపాధ్యాయుడిపై బోధన విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై మెమోలు ఇచ్చినట్లు సమాచారం. విద్యార్థులకు ఆదర్శంగా ఉండవలసిన ఉపాధ్యాయులు ఇలా దాడులకు దిగడంపై పలువురు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

చిలకలూరిపేటలో విద్యుత్ బృందాల దాడులు

చిలకలూరిపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలో విద్యుత్ శాఖ అధికారులు 36బృందాలుగా ఏర్పడి విద్యుత్ సర్వీసుల తనిఖీ జరిపారు. అనధికారికంగా అధికలోడు విద్యుత్ వినియోగం చేసుకుంటున్న 64 సర్వీసులకు రూ.5.16లక్షలు, అనధికారికంగా విద్యుత్ వినియోగిస్తున్న 2 సర్వీస్‌లకు రూ.80వేలు, గృహ వినియోగ విద్యుత్ కనెక్షన్ తీసుకొని వాణిజ్య అవసరాలకు వాడుకుంటున్న 2 సర్వీస్‌లకు రూ.15వేలు మొత్తం రూ.6.11లక్షలు అపరాధ రుసుం జరిమానా విధించారు. సీఆర్‌డీఏ సర్కిల్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఎం.శ్రీనివాస్ నేతృత్వంలో గుంటూరు టౌన్2 ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వై.ఏడుకొండలు, డీపీఈ అండ్ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ఏ కరీం ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు.

రికవరీ చేసిన ఫోన్లు బాధితులకు అందజేత

చిలకలూరిపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఏడుగురికి ఫోన్ లను రికవరీ చేసి అర్బన్ సీఐ పి రమేష్ గురువారం అందచేశారు. బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈపూరు ఎంఈవోగా జ్యోతి బాధ్యతల స్వీకారం

ఈపూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఈపూరు మండల విద్యాశాఖ అధికారిగా జ్యోతి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు వినుకొండ ఎంఈవో ఇన్చార్జిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా బాధ్యతలు తీసుకున్న జ్యోతిని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు సన్మానించారు.

తైక్వాండోలో ఎస్ఎస్ఎన్ విద్యార్థికి బంగారు పతకం

నరసరావుపేట టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా తైక్వాండో 63కిలోల విభాగంలో ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి ఆర్.హనుమానాయక్ బంగారు పతకం సాధించాడని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్ గురువారం తెలిపారు. త్వరలో జరగనున్న రాష్ట్ర, అంతర్ జిల్లాల పోటీలకు ఆర్.హనుమానాయక్ ఎంపికయ్యాడన్నారు. ఈ సందర్భంగా ఆర్ హనుమానాయక్‌ను పాలకవర్గ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, జాయింట్ సెక్రటరీ ఊటుకూరి వెంకట అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ శ్రీనివాససాయి, పీడీ డాక్టర్ యక్కల మధుసూధనరావులు అభినందించారు.

మండలంలో కొత్త తరహా దొంగతనాలు

రొంపిచర్ల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో కొత్త తరహా దొంగతనాలు ప్రారంభమయ్యాయి. మాచవరం, నల్లగార్లపాడు, మర్రిచెట్టుపాలెం, బెహరావారిపాలెం, రెడ్డిపాలెం గ్రామాల్లో ద్విచక్ర వాహనాల బ్యాటరీలను కొద్ది రోజుల నుంచి దొంగలు చోరీ చేస్తున్నారు. గడిచిన 15రోజుల కాలంలో సుమారు 20వాహనాల్లో బ్యాటరీలను దొంగిలించారు. ఇంటి బయట పార్కింగ్ చేసిన ట్రాక్టర్లు, ఆటోలు, దొంగలు లక్ష్యంగా చేసుకున్నారు. ఒక రోజు దొంగలకు ఏమీ దొరక్కపోవటంతో ఊరికి కొద్ది దూరంగా వదిలి పెట్టి ఉన్న ట్రాక్టర్ ట్రక్కు చెక్కలను దొంగిలించు వెళ్లారు. మర్రిచెట్టుపాలెంలో ట్రాక్టర్‌లోని బ్యాటరీలతో పాటు ద్విచక్ర వాహనాన్ని దొంగిలించారు. నల్లగార్లపాడులో ట్రాక్టర్‌లోని బ్యాటరీని దొంగిలించే క్రమంలో చుట్టుపక్కల వారు నిద్రలేచి కేకలు వేయటంతో దొంగలు పొలాల మీదుగా పరుగులు తీశారు. ఊరి బయట పార్కింగ్ చేసి ఉన్న స్కూల్ బస్సులోని ట్యాంకుల నుంచి ఆయిల్ దొంగిలిస్తున్నారు. ఒక్కొక్క బ్యాటరీ విలువ రూ.8వేలు వరకు ఉంటుందని బాధితులు తెలిపారు.

ఉపాధి పనులను గుర్తించండి: ఏపీఎం

నరసరావుపేట రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట మండలంలోని 28గ్రామ పంచాయతీల పరిధిలో రానున్న 2026 -2027 ఆర్థిక సంవత్సరానికి పనులు గుర్తించాలని ఉపాధి హామీ ఏపీవో కోటేశ్వరరావు తెలిపారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డ, కేశానుపల్లి గ్రామాలలో గురువారం ఏపీవో కోటేశ్వరరావు ఉపాధిహామీ పనుల గుర్తింపుపై సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఉపాధిహామీలో ఉన్న కూలీలందరికి నూరుశాతం పనిదినాలు కల్పించాలని అందుకు అవసరమైన పనులను గుర్తించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాలలో వలసల నివారణకు అర్హులైన ఉపాధి కూలీలందరికి పనికల్పనే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని సూచించారు.

ఎలుకల నిర్మూలనతో అధిక దిగుబడులు

చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

బొందిలిపాలెం (శావల్యాపురం) నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రైతులు పంట పొలాల్లో ఎలుకలను సకాలంలో నిర్మూలించినపుడే అధిక దిగుబడులు సాధించగలుగుతారని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా శావల్యాపురం మండలం బొందిలిపాలెం గ్రామంలో ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందజేస్తున్న బ్రోమోడయోలిన్ మందులను ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు గురువారం పంపిణీ చేశారు. గ్రామంలో రైతులు సాగుచేసిన వరిపంటను వ్యవసాయశాఖాధికారులతో కలసి జీవీ సందర్శించారు. అనంతరం జీవీ మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముఖని, రైతుల ఆర్థికంగా అభివృద్ధి చెందినపుడే దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఒత్తుల వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ గడిపూడి విశ్వనాథం, డీసీ చైర్మన్ మందలపు వెంకటనారాయణ, గ్రామపార్టీ అధ్యక్షుడు పాపసాని హనుమంతరావు, ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య, ఆత్మ డీపీడీ వెంకటేశ్వరరావు, ఏడీఏ రవికుమార్, ఇన్‌చార్జి ఏవో రామినేని రామారావు, వీఏఏ ఇర్మియా తదితరులు పాల్గొన్నారు.

వినుకొండను హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

బొందిలిపాలెం (శావల్యాపురం) నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వినుకొండ నియోజకవర్గాన్ని హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గంలో రైతులు 25వేల హెక్టార్లలో హార్టీకల్చర్ పంటలు సాగుచేసేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమానికి గురువారం శావల్యాపురం మండలం బొందిలిపాలేనికి విచ్చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు విలేకరులతో మాట్లాడుతూ ఉద్యానవన పంటలతోనే రైతులు ఆర్థికంగా ఎదుగుతారని, ఉద్యానవన పంటల సాగుకు ప్రభుత్వం 90శాతం రాయితీలను అందిస్తూ రైతులను ప్రోత్సహిస్తుందన్నారు.



బొందిలిపాలెంలో వరిపంటను పరిశీలిస్తున్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

డ్రెయినేజీ సమస్య తలెత్తకుండా చూడాలి

శావల్యాపురం, నవంబరు13 (ఆంధ్రజ్యోతి): రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద డ్రెయినేజీ సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కాంట్రాక్టర్లకు సూచించారు. శావల్యాపురం నుంచి కారుమంచి మార్గంలోని రైల్వేగేటు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఆర్‌యూబీని ఆయన గురువారం పరిశీలించారు. జీవీ మాట్లాడుతూ గతంలో వినుకొండ నియోజకవర్గంలో పలుచోట్ల నిర్మించిన ఆర్‌యూబీల వద్ద వర్షపునీరు నిలబడి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కాబట్టి డ్రెయినేజీ సమస్య లేకుండా చూడాలన్నారు. ఆర్‌యూబీలో నీరు ఎప్పటికప్పుడు కొంకేరువాగులో కలిసేలా రైలు పట్టాల పక్కగా పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని, ఎస్టీ కాలనీలోని మురికికాలువల్లో నీరు కూడా అదే పైప్‌లైన్‌లో కలిపేలా చూడాలన్నారు. ఆర్‌యూబీ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్మాణపనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు నలమాటి వెంకటేష్, సీనియర్ నాయకులు గద్దె వీరమస్తాన్‌రావు, తిరువీధి శ్రీను, ప్రత్తిపాటి కోటిలింగం, ప్రభుహుస్సేన్, అంబటి అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.



శావల్యాపురంలో నిర్మిస్తున్న ఆర్‌యూబీని పరిశీలిస్తున్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

మునిసిపల్ అధికారుల విస్తృత తనిఖీలు

నరసరావుపేట రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో మునిసిపల్ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవన నిర్మాణాలపై విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ జశ్వంతరావు తెలిపారు. పట్టణంలో అనధికార నిర్మానాలు, టౌన్ ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించే భవనాలపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో మునిసిపల్ అధికారులు ప్రతిరోజు వార్డులో పర్యవేక్షణలో ప్లానుకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను తొలగించడం జరుగుతుందని తెలిపారు.



నిర్మాణాలను పరిశీలిస్తున్న మునిసిపల్ అధికారులు

క్రిస్టియన్‌పాలెంలో ఆక్రమణల తొలగింపు



పొక్లెయిన్‌తో అక్రమ కట్టడాలను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు

వినుకొండ టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 27వ వార్డు క్రిస్టియన్‌పాలెంలోని సుమారు ఎకరా13 సెంట్లు భూమిని కొందరు స్వార్థపరులు ఆక్రమించుకొని అమ్ముకునేందుకు ప్రయత్నిస్తుండగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ భారీగా పోలీస్ బందోబస్తు మధ్య భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువైన ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకొని విక్రయాలు చేస్తున్న నేపథ్యంలో ఈ భూమిని స్థానికులకు ఉపయోగపడేవిధంగా అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టేందుకు భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుచేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనిపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. భూమిని స్వాధీనం చేసుకునే క్రమంలో పట్టణ సీఐ ప్రభాకర్, రూరల్ సీఐ బ్రహ్మయ్య, నియోజకవర్గంలోని ఎస్ఐలు సంఘటనా స్థలంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

దాడిలో గాయపడిన యువకుడు మృతి

వినుకొండటౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఓబయ్యకాలనీకి చెందిన అచ్చుకట్ల రాంబాబు (22)పై కొంతమంది యువకులు దాడి చేసిన నేపథ్యంలో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్

వినుకొండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు.

నేడు వినుకొండ టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం

వినుకొండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వినుకొండ నియోజకవర్గంలో నూతనంగా ఎంపికైన పార్టీ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం నవంబరు 14వ తేదీ శుక్రవారం ఉదయం 9గంటలకు వినుకొండ పట్టణంలోని గంగినేని కల్యాణ మండపంలో జరగనుంది. కార్యక్రమానికి ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవి, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించనున్నారు.

రైతులు ఈ పంటలో నమోదు చేసుకోవాలి

● జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు

నరసరావుపేట రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో ఖరీఫ్ 2025 పంట కాలానికి సంబంధించి వివిధ రకాల పంటలు సాగుచేసిన భూ కమతాలను ఈ పంట యాప్‌లో నమోదు చేయడం పూర్తయిందని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు తెలిపారు. రైతుల వివరాలను సామాజిక తనిఖీ నిమిత్తం ముసాయిదా జాబితాను అన్ని రైతు సేవా కేంద్రాలలో బుధవారం ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. నవంబరు 17వ తేదీ వరకు రైతులు సవరణలను సమర్పించే అవకాశం ఉందని తెలిపారు. ఇ-పంట ఖరీఫ్ 2025 సీజన్ సవరణ కోసం ఇదే చివరి అవకాశం అన్నారు. తుది జాబితా ప్రదర్శన తరువాత ఎటువంటి మార్పులు, చేర్పులు ఉండవని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో విలీనం ఆపాలి

● అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్

నరసరావుపేట రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూలు పిల్లలు తగ్గిపోతున్నారన్న సాకుతో అంగన్వాడీ సెంటర్లను ప్రభుత్వ పాఠశాలలలో విలీనం చేయాలన్న కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షురాలు గుంటూరు మల్లీశ్వరి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పీడీ ఉమాదేవికి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పల్నాడు జిల్లావ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల వద్ద నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు ఆమె పీడీకి వివరించారు. ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో ప్రీస్కూలు బలోపేతానికి 6ఏళ్ల లోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రాలలో నమోదు చేయాలని అంగన్వాడీ సెంటర్ల లోనే ఉండేలా ప్రైవేట్ కాన్వెంట్లకు జీవో ఇవ్వాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని, యూనిఫామ్, టై, బెల్ట్, బూట్లు ఇచ్చి బలోపేతం చేయాలన్నారు. అదనపు పనులు అప్పగించరాదని ఆన్‌లైన్ వర్క్‌ల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆమెతోపాటు పలువురు అంగన్వాడీలు పాల్గొన్నారు.

కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ సముచిత స్థానం కలిగిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని టౌన్ హాల్‌లో గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ నరసరావుపేట పట్టణ క్లస్టర్‌లు, నరసరావుపేట మండలం, రొంపిచర్ల మండలం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్రగ్రంథాలయం చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు నల్లపాటి రామచంద్రప్రసాద్, నాగసరపు గుప్తా, కపిలవాయి విజయకుమార్, గట్టుపల్లి సత్యం, బండారుపల్లి విశ్వేశ్వరరావు, పల్లెల నాగిరెడ్డి, కొట్ట కిరణ్, పునాటి శ్రీనివాసరావు, మొండితోక రామారావు, దాసరి ఉదయశ్రీ, కనుమూరి లక్ష్మి, బత్తుల సెల్వరాజ్ పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి: అరవిందబాబు

నరసరావుపేట రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. నరసరావుపేట మండలం కేసానుపల్లిలో రూ.30లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవిందబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. వారం రోజుల్లోనే నియోజకవర్గంలో దాదాపు రూ.3కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది అన్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఆధ్వర్యంలో రూ.1.50 కోట్లతో మంచినీటి కుళాయిలు, తాగునీటి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉండాలి: డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి



కార్యక్రమంలో మాట్లాడుతున్న పీడీ ఝాన్సీరాణి


వినుకొండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక మున్సిపల్ ఆఫీస్‌లోని జాషువా కళాప్రాంగణంలో మూడు రోజుల మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీరాణి పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని తొమ్మిది మండలాల ఏపీఎంలు, ఒక సీసీ, అకౌంటెంట్‌లు, ఐదు మండలాల మండల సమాఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా పీడీ ఝాన్సీ రాణి మాట్లాడుతూ హాస్పిటల్లో కాన్పులు, విద్య, సామాజిక భద్రత అంశాలు, ప్రజలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీడీ రాజాప్రతాప్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజని, వినుకొండ మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, సెక్రటరీ కమల, ఏపీఎం రామాంజనేయులు, మిగిలిన తొమ్మిది మండలాల ఏపీఎంలు, సీసీలు, అకౌంటెంట్‌లు, సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

ములకలూరు సచివాలయంలో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ

నరసరావుపేట రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అస్తవ్యస్తంగా గ్రామ సచివాలయాలు అంటూ ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి టీవీ కృష్ణకుమారి గురువారం ములకలూరు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఉద్యోగుల హాజరు వివరాలను పరిశీలించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

ప్రకృతి వ్యవసాయంతో నిరంతర ఆదాయం

● పీడీ అమలకుమారి



శిక్షణ కార్యక్రమంలో అవగాహన కలిగిస్తున్న పీడీ అమలకుమారి

నరసరావుపేట రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ విధానంలో ప్రధాన పంటతో పాటు విభిన్న పంటలను సాగు చేయడం వలన రైతులకు నిరంతర ఆదాయం సమకూరుతుందని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీమతి కె. అమల కుమారి తెలిపారు. రైతు సాధికారక సంస్థ ఆధ్వర్యంలో, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఐసీఆర్‌పీల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు నరసరావుపేటలోని జిల్లా ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ విధానంలో వరి, మిరప, పత్తి, మొక్కజొన్న, కూరగాయల వంటి ప్రధాన పంటలతోపాటు పలు అంతర పంటలు వేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. అంతేకాక భూమి ఆరోగ్యంగా ఉండాలంటే 365 రోజులు పచ్చని పంటలతో భూమిని కప్పి ఉంచాలని సూచించారు. రైతులు గ్రామంలోనే ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, నీమాస్త్రం వంటి కషాయాలను తయారు చేసుకోవాలన్నారు. వీటిని సకాలంలో వినియోగించడం ద్వారా శిక్షణలో ఏ-గ్రేడ్ ఏటీఎం మోడల్ ఆధారంగా పంటల ప్రణాళిక, సాగు విధానాలపై సిబ్బందికి మార్గదర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ మల్లేశ్వరి, అదనపు డీపీఎం ప్రేమ్ రాజ్, జిల్లా ఎన్ఎఫ్ఏలు సైదయ్య, అప్పలరాజు, నందకుమార్, సౌజన్య, మేరీ, మాస్టర్ ట్రైనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు సంక్షేమ, అభివృద్ధి కార్యదర్శులకు శిక్షణ

నరసరావుపేట రూరల్, నవంబర్ 13 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రతిష్టత్మకంగా చేపట్టిన విజన్ 2047 భాగంగా స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ ట్రావెల్ బంగ్లాలో వార్డు సంక్షేమ, అభివృద్ధి కార్యదర్శులకు శిక్షణ నిర్వహించడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ జశ్వంతరావు తెలిపారు. నరసరావుపేట పట్టణం ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కలిగించాలన్నారు.

వైభవంగా పోతవరం ఉరుసు

చిలకలూరిపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం పోతవరంలో మౌలానా మౌల్వీ అబ్దుల్ బాష బాబా ఉరుసు మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దాతల సహకారంతో దర్గా కమిటీ వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అబ్దుల్ బాష బాబా సమాధిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉరుసు సందర్భంగా చిలకలూరిపేట రూరల్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉపాధి హామీ జాబ్‌కార్డులను ఈకేవైసీ చేయించుకోవాలి: ఏపీఎం కోటేశ్వరరావు

నరసరావుపేట రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఏపీఎం కోటేశ్వరరావు తెలిపారు. నరసరావుపేట మండలంలోని 26 గ్రామ పంచాయతీ పరిధిలో జాబ్‌కార్డు కలిగిన 21 వేలమంది తమ కార్డులను ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో ఈకేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే పని కల్పించడం జరుగుతుందన్నారు. ఉపాధిహామీ పథకంలో ఎటువంటి అవకతవకలకు చోటులేకుండా చేసేందుకు ఈకేవైసీ చేయించడం జరుగుతుందన్నారు.

యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

వినుకొండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దకంచర్ల గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో వివిధ పంటల మీద యాజమాన్య పద్ధతులు గూర్చి రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జీ వరలక్ష్మి మాట్లాడుతూ శనగ వేసే రైతులు కేజీ విత్తనానికి ఐదు గ్రాములు ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి చేసుకోవాలని తద్వారా ఎండు తెగులు ఆశించకుండా పైరుని కాపాడుకోవచ్చన్నారు. వరిపైరుకి అగ్గి తెగులు ఆశించినట్లయితే ట్రై సైక్లోజోల్ 120 గ్రాములు, భావిస్టిన్ 250గ్రాములు ఎకరా పైరుకి పిచికారి చేయటం ద్వారా అగ్గి తెగులు, మానికాయ, ఆకు మచ్చ తెగుళ్లు ఆశించకుండా వరి పైరును కాపాడుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈవో ఆరిఫ్, రైతు సేవా కేంద్ర సిబ్బంది యశ్వంత్ రైతు సోదరులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

పల్నాడు జిల్లా, నూజెండ్ల మండలం, కంభంపాడు గ్రామ కాపురస్తుడు లేటు. **యెండ్లూరి చెన్నయ్య** గారి కుమారుడు **పెద్ద పాలంకయ్య** అను నేను తెలియజేయునది ఏమనగా నా తండ్రి గారి స్వర్గీతముగా **లగడపాటి బాల గురవయ్య** గారి కుమారుడు **లగడపాటి అంజనేయులు** గారి వద్ద ది:**10-04-1995**న కొనుగోలు చేసి వినుకొండ సబ్ రిజిస్టర్ గారి ఆఫీస్ నందు దాక్యుమెంటు నెం: **986/1995**రు రిజిస్టర్ కాబడి యున్నది. సదరు దాక్యుమెంటుని తీసుకొని ది:**15/11/2024**న మా గ్రామమైన కంభంపాడు నుండి నూజెండ్ల వెళ్లి వస్తూ ఉండగా మార్గం మధ్యలో ఎక్కడో జారి పడిపోయినది. ఆ చుట్టుప్రక్కల ఎంత వెతికినా కనిపించి యుండలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.

యెండ్లూరి పెద్ద పాలంకయ్య
కంభంపాడు, ఫోన్: 9848130083.

ప్రకటన

మహారాజశ్రీ నరసరావుపేట చిట్‌రిజిస్ట్రార్‌గారి కోర్టు నందు
Dispute No : 42/2024
వెంకట తిరుమల చిట్ ఫండ్(ప్రై)లిమిటెడ్
నరసరావుపేట Disputant
Vs
షేక్ బషీర్ మరియు ఇతరులు
opponents
Notice as per rule 50 of the A.P. Chit Fund Rules 2008
Opponent 2,3,4 :
Opponent 2 - ముండ్రు వెంకట సుబ్బారావు S/o వరద రాజులు డి.నెం. 9-7-40,40ఎ, 41 పూజిత హాస్పిటల్, అరండల్‌పేట, నరసరావుపేట పల్నాడు జిల్లా.
Opponent 3 - ముండ్రు సుజన కుమారి W/o వెంకట సుబ్బారావు, డి.నెం. 9-7-40, 40ఎ, 41 పూజిత హాస్పిటల్, అరండల్‌పేట, నరసరావుపేట పల్నాడు జిల్లా.
Opponent 4 - చల్లా విశ్వనాథ్ S/o శ్రీనివాసరావు డోర్ నెం. 8-9-21, వరవకట్ట, నరసరావుపేట, పల్నాడు జిల్లా.
పైన తెలియచేసిన Disputeకి సంబంధించి, వెంకట తిరుమల చిట్‌ఫండ్ కంపెనీవారు మీపై చిట్‌రిజిస్ట్రారు గారి కోర్టులో పైనంబరుపైన Dispute దాఖలు చేసి ఉన్నారు. అందుకు సంబంధించి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందువల్ల పైనంబరు Disputeలో మీకు నోటీసులు జారీ కాగలందులకు గాను, ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసిందిగా ఆర్డరు చేసినారు. కావున మీరు ది.**29-11-2025**వ తేదీన **ఉదయం గం॥ 10-30ని॥లకు** నర్సరావుపేట చిట్‌రిజిస్ట్రార్ గారి కోర్టులో హాజరు అయ్యి, మీకు గల అక్షేపణలను స్వయంగా గాని, లేక న్యాయవాది ద్వారా గాని తెలియచేసుకొనగలరు. లేని యెడల మీపై పరోక్షంగా పై Dispute 42/2024 నందు తీర్మానం చేయబడునని ఈపేపరు ప్రకటన ద్వారా తెలియచేయటమైనది.
వాయిదా తేది : 29-11-2025, నర్సరావుపేట, పల్నాడు జిల్లా.
ఇట్లు : మేనేజరు / ఫోర్‌మెన్
వెంకట తిరుమల చిట్‌ఫండ్(ప్రై)లిమిటెడ్
నర్సరావుపేట.

ప్రకటన

మహారాజశ్రీ నరసరావుపేట చిట్‌రిజిస్ట్రార్‌గారి కోర్టు నందు
Dispute No : 53/2023
వెంకట తిరుమల చిట్ ఫండ్(ప్రై)లిమిటెడ్
నరసరావుపేట Disputant
Vs
గుగ్గిలం విఘ్నేశ్వరరావు మరియు ఇతరులు
opponents
Notice as per rule 50 of the A.P. Chit Fund Rules 2008
Opponent - 1,2,6
Opponent 1 - గుగ్గిలం విఘ్నేశ్వరరావు S/o ఉపేంద్రరావు, ప్రొప్రయిటర్ M/S శ్రీ వెంకటేశ్వర ఏజన్సీస్, డోర్ నెం 3-6-32/19 / 4&5, చౌడేశ్వరమ్మ గుడి రోడ్, పాతూరు, నరసరావుపేట (పో), పల్నాడు జిల్లా.
Opponent 2 - గుగ్గిలం మల్లేశ్వరి W/o విఘ్నేశ్వరరావు, ప్రొప్రయిటర్ M/S శ్రీ వెంకటేశ్వర ఏజన్సీస్, డోర్ నెం 3-6-32/19 / 4&5, చౌడేశ్వరమ్మ గుడి రోడ్, పాతూరు, నరసరావుపేట (పో), పల్నాడు జిల్లా.
Opponent 6 - గుగ్గిలం సందీప్ S/o విఘ్నేశ్వరరావు, ప్రొప్రయిటర్ M/S శ్రీ వెంకటేశ్వర ఏజన్సీస్, డోర్ నెం 3-6-32/19 / 4&5, చౌడేశ్వరమ్మ గుడి రోడ్, పాతూరు, నరసరావుపేట (పో), పల్నాడు జిల్లా.
పైన తెలియచేసిన Disputeకి సంబంధించి, వెంకట తిరుమల చిట్‌ఫండ్ కంపెనీవారు మీపై చిట్‌రిజిస్ట్రారు గారి కోర్టులో పైనంబరుపైన Dispute దాఖలు చేసి ఉన్నారు. అందుకు సంబంధించి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందువల్ల పైనంబరు Disputeలో మీకు నోటీసులు జారీ కాగలందులకు గాను, ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసిందిగా ఆర్డరు చేసినారు. కావున మీరు ది.**29-11-2025**వ తేదీన **ఉదయం గం॥ 10-30ని॥లకు** నర్సరావుపేట చిట్‌రిజిస్ట్రార్ గారి కోర్టులో హాజరు అయ్యి, మీకు గల అక్షేపణలను స్వయంగా గాని, లేక న్యాయవాది ద్వారా గాని తెలియచేసుకొనగలరు. లేని యెడల మీపై పరోక్షంగా పై Dispute 53/2023 నందు తీర్మానం చేయబడునని ఈపేపరు ప్రకటన ద్వారా తెలియచేయటమైనది.
వాయిదా తేది : 29-11-2025, నర్సరావుపేట, పల్నాడు జిల్లా.
ఇట్లు : మేనేజరు / ఫోర్‌మెన్
వెంకట తిరుమల చిట్‌ఫండ్(ప్రై)లిమిటెడ్
నర్సరావుపేట.